


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 194 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 21 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :194 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 21 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

- ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏపీ ప్రభుత్వం ముందడుగు
- ఏపీ అసెంబ్లీలో చర్చ
- కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధత ను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు.మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి,

వివరాలు 2లో..

## క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగింపు...

### స్టేడియం వద్ద వైసీపీ నేతల ఆందోళన

- వైజాగ్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగిస్తూ ప్రభుత్వ నిర్ణయం
- దీంతో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల విమర్శలు
- ఈ నేపథ్యంలో ఈరోజు స్టేడియం వద్ద ఆందోళనకు పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ వైసీపీ నేతలు ఆందోళనకు దిగారు. ప్రస్తుతం జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా... తాడిగడప మున్సిపాలిటీకి, వైజాగ్ క్రికెట్ స్టేడియానికి వైఎస్ఆర్ పేరును తొలిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. విశాఖ క్రికెట్ స్టేడియానికి వైఎస్ఆర్ పేరును తొలగించడంపై ఈరోజు వైసీపీ నేతలు ఆందోళనకు పిలుపునిచ్చారు. ఈ నిరసనల్లో భాగంగా ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు మధురవాడలోని క్రికెట్ స్టేడియంకు చేరుకుని వైఎస్ఆర్ విగ్రహం ముందు నిరసనకు దిగారు. స్టేడియానికి తిరిగి వైఎస్ఆర్ పేరును జోడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా

వివరాలు 2లో..

## సీఐడీ కస్టడీకి వంశీ... ఆదేశాలు జారీ చేసిన కోర్టు



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగించింది. ఈమేరకు విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.
ఈ కేసులో వంశీని ఏ-71 గా పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. కాగా, కోర్టు ఆదేశాలతో వల్లభనేని వంశీని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్

### చిరంజీవిపై చంద్రబాబు ప్రశంసల జల్లు

- యూకే పార్లమెంటులో చిరంజీవికి విశిష్ట సన్మానం
- లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు ప్రదానం
- హార్టీ కంగ్రాచ్యులేషన్స్ చిరంజీవి గారూ అంటూ చంద్రబాబు ట్వీట్



**పెన్ పవర్ డెస్క్:**యూకే పార్లమెంటులో అక్కడి ఎంపీల సమక్షంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానం జరగడం తెలిసిందే. బ్రిడ్జ్ ఇండియా సంస్థ చిరంజీవిని బ్రిటన్ చట్టసభ వేదికగా లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డుతో గౌరవించింది. ఈ పురస్కారం నేపథ్యంలో చిరంజీవిపై అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ఏపీ

వివరాలు 2లో..

## ఏపీలో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తాం

- ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలపై బిల్ గేట్స్ హర్షం
- రాష్ట్రంలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తామని వెల్లడి
- మొన్న ఢిల్లీలో బిల్ గేట్స్ తో సీఎం చంద్రబాబు భేటీ
- ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్‌తో పలు ఒప్పందాలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వంతో ఒప్పందాలపై మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఏపీలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

వివరాలు 2లో..

## ఏపీ శాసన సభ్యులపై స్పీకర్ షాకింగ్ కామెంట్స్.. దొంగల్లా వచ్చి వెళ్తున్నారంటూ ఫైర్



- రిజిస్టర్ లో సంతకం పెట్టి వెళ్లిపోతున్నారని తీవ్ర ఆగ్రహం
- ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఇలా చేయడమేంటని ఫైర్
- గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత వైసీపీ ఎమ్మెల్యేలు ఏడుగురు గాయబ్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ శాసన సభ సమావేశాల సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు షాకింగ్ కామెంట్స్ చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు సభకు దొంగల్లా వచ్చి వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేశాక అసెంబ్లీ నుంచి గాయబ్ అయిపోతున్నారని విమర్శించారు. రిజిస్టర్ లో సంతకం పెట్టిన పలువురు

వివరాలు 2లో..

## నేడు, రేపు తెలంగాణలో వర్షాలు

- ద్రోణి కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- కొన్ని చోట్ల వడగళ్ల వానలు
- ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గే అవకాశం



**పెన్ పవర్ డెస్క్:**ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలం గాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతా వరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు

- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంపై పోలీసులు సీరియస్
- మొత్తం 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు
- అరెస్టు భయంతో దేశం వదిలి పారిపోయిన యూట్యూబర్లు



**పెన్ పవర్ డెస్క్:**తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యా ప్స్ వ్యవహారం మరింత ముదు రుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు,

వివరాలు 2లో..

## నా హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోయింది

- యూకే పార్లమెంటులో చిరంజీవికి అపురూప సన్మానం
- లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందించిన బ్రిడ్జ్ ఇండియా గ్రూప్
- సోషల్ మీడియాలో చిరంజీవి పోస్టు



**పెన్ పవర్ డెస్క్:**యూకే పార్లమెంట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానం లభించింది. ఎంతో మంది పార్లమెంటు సభ్యులు, మంత్రులు, సహాయ మంత్రులు,

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు... 22 మంది నక్సల్స్ మృతి!

- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- బీజాపూర్, కాంకెర్ జిల్లాలో రెండు ఎన్‌కౌంటర్లలో 22 మంది మావోల హతం
- నక్సలైట్ల దాడిలో ఓ జవాను మృతి
- ఘటనాస్థలి నుంచి తుపాకులు, భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం



**పెన్ పవర్ డెస్క్:**ఛత్తీస్‌గఢ్ బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. బీజాపూర్, కాంకెర్ జిల్లాలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో 22 మంది నక్సల్స్ హతమయ్యారు. మావోల దాడిలో ఓ జవాను మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్-దంతెవాడ జిల్లాల

వివరాలు 2లో..

## దుర్యోధనుడిగా అదరగొట్టిన రఘురామకృష్ణరాజు.. అభినందించిన చంద్రబాబు, పవన్

- ధుర్యోధన ఏకపాత్రాభినయం చేసి అందరితో చప్పట్లు కొట్టించిన రఘురామకృష్ణరాజు
- విజయవాడ ఏ1 కన్వెన్షన్ లో ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాలు
- ధుర్యోధన ఏకపాత్రాభినయం ప్రదర్శించిన డిప్యూటీ స్పీకర్ రఘురామ
- స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చిన సభికులు

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**నగరంలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు దుర్యోధనుడి వేషధారణలో నటించి అదరగొట్టారు. 'ఏమంటివి..ఏమంటివి?' అంటూ దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. ఆయన డైలాగ్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా సభ్యులంతా చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కేరింతలతో



ఎడిటర్ వ్యూ

## బెట్టింగ్ మాఫియాలకు చెక్....

ఒకర్ని చూసి మరొకరు. ఈజీ మనీ. ప్రమోషన్ చేసేద్దాం, పైసలు పట్టేద్దాం. ఇదీ గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఇన్ ఫ్లూయెన్సర్లు వ్యవహరిస్తున్న తీరు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ పుట్ట పగలడంతో చాలా మంది ఫోన్లు స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇంకొందరైతే.. తమకు తెలియకుండా చేశాం.. క్షమించాలంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ఇంకొందరు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేసినా చేయలేదని ఇంకా బుకాయించే పరిస్థితిలో ఉన్నారు.తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఫేక్ ప్రమోషన్ చేసిన వారున్నారు. సక్సెస్ స్టోరీలంటూ కబుర్లు చెప్పిన వాళ్లున్నారు. లింకులు ఇచ్చి జాయిన్ అవ్వాలంటారు. ఫేక్ ప్రామిస్ లు కూడా చేస్తుంటారు. డబ్బులు గ్యారెంటీ నాది పూచీ అంటారు. సో ఇవన్నీ బెట్టింగ్ రొంపిలోకి దింపడమే. కేవలం మాటతో చెప్పకుండా అన్నీ ఫేక్ ప్రచారాలతో జనం నిండా మునిగేలా చేసిన వారెందరో. ఇప్పుడు వారందరి భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. మోసపోయిన వారు, సామాజిక కార్యకర్తలు చాలా మంది కంప్లైంట్లు కూడా చేస్తున్నారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్లది ఒక తప్పైతే.. ఈ గేమింగ్ ను నడిపిస్తున్న వారిది మరో ఇష్యూ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణలో బ్యాన్ ఉన్నప్పటికీ ఆయా వెబ్‌సైట్ల వినియోగానికి ఇక్కడి ప్రజలను ఎలా అనుమతిస్తున్నారంటూ సంబంధిత వెబ్‌సైట్ల నిర్వాహకులు, ఇంటర్నెట్ ప్రొవైడర్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇటీవలే నిలదీసింది. పలు బెట్టింగ్, గేమింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో నమోదైన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, లోకల్ బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తులకు నిషేధిత గేమింగ్ సైట్లలో లాగిన్ అయ్యేందుకు అవకాశం ఎందుకిస్తున్నారని ప్రశ్నలు సంధించారుఇదీ గత కొన్ని రోజులుగా అందరినీ పోలీసులు అలర్ట్ చేస్తూ ఇస్తున్న మెసేజ్. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సిచ్యువేషన్ చేయిజారిపోయింది. బెట్టింగ్ యాప్ లతో పరిచయం లేకపోయినా తాము ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో ఫాలో అయ్యే వారు చెప్పుడు మాటలు విని జేబులు, ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరైతే అప్పుల పాలై వాటిని కట్టలేక ప్రాణాలు తీసుకున్నారు. ఇంకొందరైతే అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు.సక్సెస్‌కు, సంపాదనకు షార్ట్ కట్స్ అంటూ ఏవీ లేవు. షార్ట్ కట్స్ లో వెళ్తే చివరకు మిగిలేది కష్టాలు, నష్టాలే. డ్రగ్స్, బెట్టింగ్స్ ఒకదానికొకటి ఇంటర్ లింక్. ఎలా ఉందో చూద్దాం అని ఒక్కసారి ముట్టుకుంటే వదిలి పెట్టవు. వ్యసనంగా మారుతాయి. చివరికి బానిసలుగా చేసుకుంటున్నాయి. ఫైనల్ గా నిండా ముంచేస్తాయి. జీవితాన్ని ఆగం చేస్తాయి. చక్కగా సంపాదించుకునే వారు కూడా చిన్న గేమ్ చిటికెలో ఆడేద్దాం, లక్షలు కోట్లు కొల్లగొడుదాం అనుకుంటున్నారు. చివరికి అన్నీ కోల్పోతున్నారు. ఆ భ్రమల నుంచి బయటపడేసరికి ఏమీ లేకుండా చేసుకుంటున్నారు. ఇదీ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడిన వారి దుస్థితి.సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే నిషేధిత బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి భరతం పడుతున్నారు పోలీసులు. సబ్ స్క్రైబర్లు ఎక్కువగా ఉంటే చాలు.. ఒకరిని చూసి మరొకరు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఎవరు ఎటు మునిగితే మాకేంటి అనుకుంటూ వీడియోలు చేశారు. ఏపీ, తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ పై బ్యాన్ ఉంది. కానీ తమ ఫాలోవర్లను తెలివిగా ట్రాప్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లో చేరాలని చెప్పి.. అక్కడ నిషేధిత లింకులు వేస్తూ ఇన్ స్టాల్ చేసి ఆడిస్తూ.. డబ్బులు లేకపోతే మొదటగా ప్రమోషన్ గా కొంత ఇప్పిస్తూ రొంపిలోకి దింపి నిలువుదోపిడీ జరిగిపోయేలా చేస్తున్నారు. ఏదో ఒక రోజు పాపం పండుతుంది కదా.. ఇప్పుడు తెలుగు నాట బెట్టింగ్ యాప్స్ ఇష్యూ హాట్ డిబేట్ గా మారింది.లేటెస్ట్ గా 11 మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అందరి సోషల్ మీడియా అకౌంట్లు చెకింగ్ నడుస్తోంది. డిలీట్ చేసినా సరే యూట్యూబ్, గూగుల్, ఫేస్ బుక్ కంపెనీలతో మాట్లాడి వాటిని రిట్రైవ్ చేయిస్తారు. ఆధారాలన్నీ సేకరించి చర్యలకు రెడీ అవుతున్నారు పోలీసులు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ ఎథిక్స్ లేని చెత్త వీడియోలు చేస్తున్నాడని పోలీసులు అంటున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ముసుగులో ఏది చేస్తామన్నా కుదరదు అంటున్నారు. ప్రెజెంట్ కొందరు ఫోన్లు స్విఛాఫ్ చేసుకుని పరారయ్యారు. ఇంకొందరు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. కానీ ఎప్పటికైనా బయటకు రావాల్సిందే కదా. మొన్నటిదాకా లోన్ యాప్ లు, వేధింపులు, ఆత్మహత్యలు. ఇప్పుడు బెట్టింగ్ యాప్ ల గొడవ. చిన్నా చితకా ఇన్ ఫ్లూయెన్సర్లే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని అనుకున్నారంతా. కానీ డీప్ గా వెళ్తే డీల్స్ అన్నీ డీకోడ్ అవుతున్నాయి. హీరోయిన్లు, సెలబ్రిటీలు, యూట్యూబ్ స్టార్లు ఒక్కరేమిటి చాలా మందికి బెట్టింగ్ మాఫియా లింకులు తెరపైకి వస్తున్నాయి. అంతా ఇల్లీగల్. అయినా సరే డబ్బులకు కక్కుర్తి పడి.. భయం లేకుండా ప్రమోట్ చేసేశారు. కానీ ఇప్పుడు అందరి మ్యాటర్ బయటికొస్తోంది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కామన పబ్లిక్ కు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నవి పబ్లిక్ డొమైన్ లో ఉండవు. జీజూని ఫైల్స్ రూపంలో, సైబర్ సెక్యూరిటీకి దొరక్కుండా ఫోన్లలోకి చొరబడేలా డీల్ చేస్తుంటారు. ఇవన్నీ ఇల్లీగల్ వ్యవహారాలను అరటిపండు ఒలిచినట్టు చెప్పేది ఈ ఘనత వహించిన సోషల్ మీడియా స్టార్లు, సెలబ్రిటీలే. కొందరు యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు రిలీజ్ చేసే వారు కూడా వీడియోకు ముందు ఇలాంటిదే పిచ్చి యాప్ ను పరిచయం చేసి రొంపిలోకి దింపుతుంటారు.గతంలో దగ్గుబాటి రానా ? ప్రకాష్ రాజ్ కలిసి ఆన్ లైన్ రమ్మీ యాడ్ లో నటించారు. ఈ యాడ్ ద్వారా ఈ ఇద్దరూ గ్యాంబ్లింగ్ ను ప్రోత్సహిస్తున్నారని కోయంబత్తూర్ కు చెందిన ఓ సామాజిక కార్యకర్త కేసు వేశాడు. అంతే కాదు అప్పట్లో ఈ ఇద్దరి తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పుడు లేటెస్ట్ ఎపిసోడ్ తో మరోసారి విమర్శలు పెరుగుతున్నాయివీళ్లే కాదు గతంలో మంచు లక్ష్మి, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ ఇష్యూస్ తెరపైకి వస్తున్నాయి. వారందరిపైనా చర్యలు తీసుకోవాల్సిందే అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో యాంకర్ శ్యామల కూడా ఉండడంతో ఆమెను అధికార ప్రతినిధి పోస్ట్ నుంచి వైసీపీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జనసేన నేత కిరణ్ రాయల్.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రొవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

# ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం

- మొదటి పేజీ తరువాయి

చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు. జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు.

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు. రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## నా హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోయింది

- మొదటి పేజీ తరువాయి

దౌత్యవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ ఇండియా బృందం ఆయనకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందజేసింది. దీనిపై చిరంజీవి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

"ఇంతమంది ప్రముఖుల సమక్షంలో ఈ గౌరవం పొందడం పట్ల నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. వారి నా గురించి చెప్పిన విషయాలు ఎంతో సంతోషాన్ని కలిగించాయి.

బ్రిడ్జ్ ఇండియా బృందం అందించిన జీవితకాల సాఫల్య పురస్కారం నన్ను ఎంతగానో ఆనందపరిచింది. నా అభిమానులు, రక్తదానంతో నా రక్త సోదరులు, రక్త సోదరీమణులుగా మారిన ప్రతి ఒక్కరికీ, సినీ కుటుంబం, శ్రేయోభిలాషులు, స్నేహితులు, నా కుటుంబ సభ్యులు, నా ప్రయాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, నేను చేపట్టిన మానవతావాద కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నా పనిని మరింత ఉత్సాహంతో కొనసాగించడానికి నన్ను ప్రేరేపిస్తుంది. మీ అందరి అందమైన అభినందన సందేశాలకు ధన్యవాదాలు" అంటూ చిరంజీవి స్పందించారు. అంతేకాదు, తనకు యూకే పార్లమెంటులో జరిగిన సన్మానం తాలూకు ఫొటోలను కూడా చిరంజీవి పంచుకున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు... 22 మంది నక్సల్స్ మృతి!

- మొదటి పేజీ తరువాయి

సరిహద్దు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో గురువారం ఉదయం నుంచే కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోలు ఎదురుపడి కాల్పులు జరిపారు. దాంతో వారిపై భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలి నుంచి 18 మంది మావోయిస్టుల మృతదేహాలతో పాటు తుపాకులు, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. అయితే, ఈ ఎదురుకాల్పుల్లో ఓ జవాను ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.

ఇక ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ బీఎస్‌ఎఫ్, డీఆర్‌జీ బలగాలు సంయుక్తంగా జరిపిన కూంబింగ్ ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులను మట్టుబెట్టాయి. ప్రస్తుతం రెండు జిల్లాల్లోనూ యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతుండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం.

## ఆ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పందించారు. చిరంజీవి గారూ... హార్టీ కంగ్రాచ్యులేషన్స్ అంటూ ట్వీట్ చేశారు. "సాంస్కృతిక నాయకత్వం, ప్రజాసేవలో అత్యుత్తమ కృషికి బ్రిటన్ లో మీకు జీవితకాల సాఫల్య పురస్కారం లభించడం అభినందనీయం. మానవతా దృక్పథ కోణం నుంచి చూస్తే మీరొక ఛాంపియన్. మీరు ఎన్నో జీవితాలను ప్రభావితం చేయడమే కాదు, ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు" అంటూ చంద్రబాబు కొనియాడారు.

## ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు కారణం ఇద్దరు వ్యక్తులు: పవన్ కల్యాణ్

**ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ**

**ప్రసంగించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు, మంద కృష్ణ ఎంతో కృషి చేశారన్న పవన్**



ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇవాళ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు ఇద్దరు వ్యక్తులు కారణమని... వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ ప్రారంభించిన ఉద్యమాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని వివరించారు. గతంలో ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని, గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయని వెల్లడించారు. తాను కూడా ఈ విషయంలో ఎంతో ఆసక్తి చూపించానని, ఉన్నతంగా ఆలోచించే దళిత మేధావులను కలిశానని తెలిపారు. తమ పేర్లకు చివర కులాల పేర్లను పెట్టుకోవడం అగ్రవర్ణాల్లోనే చూస్తుంటామని, కానీ మంద కృష్ణ తన పేరు చివరన కులం పేరును పెట్టుకోవడం సాహసోపేతం అని అభివర్ణించారు. ఇక, ఏపీలో మాల కులస్తులు ఎక్కువగా ఉంటారని, తెలంగాణలో మాదిగలు ఎక్కువగా ఉంటారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లోనూ ఆయా కులాల జనాభాలో తేడాలు ఉన్నాయని తెలిపారు.

ఇలా ఒక్కో చోట ఒక్కో కులం ఆధిక్యంలో ఉందని, ఈ నేపథ్యంలో వర్గీకరణ చేయడం అనేది ఎంతో సమతుల్యంతో చేయాల్సిన పని అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లును జనసేన తరఫున మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

## క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగింపు...

### స్టేడియం వద్ద వైసీపీ నేతల ఆందోళన

- మొదటి పేజీ తరువాయి

నిరసనలను ఉద్ధృతం చేస్తామంటున్నారు. ఇక ఈ స్టేడియంలో మార్చి 24, 30 తేదీలలో ఐపీఎల్ మ్యాచ్‌లు ఉన్న విషయం తెలిసిందే. దీంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఏపీలో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

కాగా, బుధవారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్‌తో రాష్ట్రానికి సంబంధించి పలు ఒప్పందాలు జరిగాయి.

### ఏపీ శాసన సభ్యులపై స్పీకర్ షాకింగ్ కామెంట్స్..

## దొంగల్లా వచ్చి వెళ్తున్నారంటూ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు సభలో కనిపించడంలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఇలా చేయడమేంటని ప్రశ్నించారు. వైసీపీ సభ్యులను ఉద్దేశించి స్పీకర్ చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. గవర్నర్ ప్రసంగం తర్వాత వైసీపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు సంతకాలు చేసి సభలో నుంచి వెళ్లిపోయారు. దీనిపై సీరియస్ అయిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. తన దృష్టిలో ఆ ఎమ్మెల్యేలకు అంత అవసరంలేదన్నారు. ప్రజలు ఎన్నుకున్న నేతలుగా సభకు హాజరై మాట్లాడవచ్చని సూచించారు. ప్రశ్నలు అడిగిన సభ్యులు కూడా కొంతమంది సభలో నుంచి మధ్యలోనే వెళ్లిపోతున్నారని విమర్శించారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం చెప్పే జవాబు ఏంటని తెలుసుకోకుండా వెళ్లిపోతున్నారని చెప్పారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పారు. ఆపై అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన తర్వాత సభలో కనిపించని ఏడుగురు ఎమ్మెల్యేల పేర్లను స్పీకర్ చదివి వినిపించారు.

## దుర్యోధనుడిగా అదరగొట్టిన రఘురామకృష్ణరాజు.. అభినందించిన చంద్రబాబు, పవన్

- మొదటి పేజీ తరువాయి

ప్రాంగణమంతా మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిల్చొని రఘురామకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, చంద్రబాబు పవన్, మంత్రి నారా లోకేశ్ చప్పట్లతో అభినందించారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

## రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు

- మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు. కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్ కి పారిపోయారని ప్రచారం జరుగుతోంది.

## డిప్యూటీ తాసిల్దారిగా తేజస్వి నీ...



**అడ్డతీగల, పెన్ పవర్ ,మార్చి20:**స్థానిక మండల కేంద్రంలో డిప్యూటీ తాసిల్దార్ గా తేజస్విని బాధ్యత స్వీకరించారు. ఈమె ఇప్పటివరకు రాజవొమ్మంగి మండలం డిప్యూటీ తాసిల్దార్ గా పని చేసి సాధారణ పరిధిలో భాగంగా అడ్డతీగల వచ్చినట్లు ఆమె తెలిపారు . గతంలో మండలంలో పనిచేసిన అనుభవం ఉందని ఆమె వివరించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఓటర్ల జాబితా తయారీతో పాటు
# కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలి

### కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 20 :**జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వారిగా ఎలక్ట్రోరోల్ సంఖ్య, నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలుబీ బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు నియామకం,శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఆధార్ నెంబర్ కు ఎలక్ట్రోరల్ అనుసంధానం చేయడం వంటి అంశాలను ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి..రాజకీయ పార్టీలు ప్రతినిధులతో చర్చించారు.ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ .. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు,, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల తరలింపు, నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలన్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం నుంచి అన్ని నియోజకవర్గాల్లో బుత్ స్థాయి అధికారులు(బీ.ఎల్.ఓ) నియమించి, ఏప్రిల్ 15 నాటికి అందరికీ శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

కాకినాడ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,లక్షల 36,916 మంది ఓటర్ల ఉన్నారన్నారు. ఇందులో 1000-1200 మంది ఓటర్లు 586 పోలింగ్ కేంద్రాల్లోనూ, 1200పైన ఓటర్లు 279 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని ఆయన తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 800-1200 మంది ఓటర్ల ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి విభాజించనున్నామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైనన్ని అన్ని సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

సమావేశంలో డీఆర్వో వెంకటరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్.అప్పారావు (బీఎస్పీ), బి.జయప్రకాష్ (కాంగ్రెస్), కె. కృష్ణమోహన్(ఆప్), ఆర్. వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు(భాజపా),
టి.ఈశ్వరరావు( సీపీఎం), ఎ. సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్త వైద్య ఖర్చులకు కంబాల శ్రీనివాసరావు 50,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం



**గోకవరం పెన్ పవర్ మార్చి 20:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ కార్యకర్త వైద్య ఖర్చులకు, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక డ్రైవర్స్ కాలనీకి చెందిన తుంగపల్లి కుమార్ కంబాల శ్రీనివాసరావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరాడు. యువకుడు తాపీమేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం బైక్ పై కొత్తపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై కోమలోకి వెళ్లిపోయాడు. రాజమహేంద్రవరం లోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు గురువారం ఆస్పత్రికి వెళ్లి అతనిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధితుడు తండ్రికి కంబాల శ్రీనివాసరావు అందజేశారు. బాధితుని పరామర్శించిన వారిలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, మేడిశెట్టి శివ రామ్, పచ్చారి నరసింహ మూర్తి, చింతలదేవి కన్నా రావు, బీజేపీ యువ నాయకులు ఉంగరాల మణిరత్నం, దేశాల నాగార్జున, దేశాల నరేష్, పసల గణేష్ తదితరులు ఉన్నారు.

## మృతుడు కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం




**టి.నర్సాపురం,పెన్ పవర్,మార్చి 20:** అనారోగ్యం చేత మరణించిన తెలుగుదేశం కార్యకర్త గుంజల సత్యనారాయణకు శ్రద్ధాంజలి ఘటించిన పార్టీ నాయకులు నల్లూరి వెంకట చలపతి రావు, బొంతు సత్యనారాయణ, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందివచ్చిన వారికీ మేము అండగాఉన్నాము అంటూ పార్టీ నాయకత్వం ముందుకు రావడం జరుగుతుందని గురువారం మళ్ళీ నిరూపించారు.

మృతుని కుటుంబానికి నల్లూరి వెంకట చలపతి రావు మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది

పార్టీ నాయకులు ఎటువంటి ఇబ్బంది వచ్చిన వారికీ తెలియచేయాలనీ గ్రామ యువకులు అందుబాటులో ఉండాలని నాయకత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో బొంతు సత్యనారాయణ.గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిపాటి దుర్గారావు కేసిన వెంకటేశ్వరావు బొంతు శ్రీను. నెక్కలపూడి రామచంద్రావు.దేవరపల్లి శ్రీను. కార్యకర్తలకు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు ప్రారంభం.




**ఆడపిల్లను చదివిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం.**

**కాకినాడ జిల్లా కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 2:** కిర్లంపూడి మండలం మండలంలోని బూరుపూడి ఎంపీపీ పాఠశాలలో గురువారం అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు ప్రారంబించారు. పోషణ కార్యక్రమంలో భాగంగా నవచేతన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వీరవరం,బూరుపూడి సెక్టార్ పరిధిలోగల అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాల ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ ఎల్ ఎం టి సభ్యులైన, పి. బూసమ్మ,కర్రిమున్నిషా అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు మూడు రోజులు పాటు ఏర్పాటు చేయడం జరిగిందనారు. తల్లులకు గర్భిణి స్త్రీలకు బాలింతలకు పోషణ,ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహనా కల్పించారు. పోషణ పిల్లల అభివృద్ధిపై బలోపేతం చేయడానికి కృషి చేయాలి అన్నారు. ప్రీస్కూల్ బలోపేతానికి అంగన్వాడీ టీచర్లు తమ కృషి చేయాలన్నారు.

## శ్రమజీవులకు మజ్జిగ వితరణ చేసి దాహార్తిని తీర్చిన
# పర్యావరణ పరిరక్షణ సంఘం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 20:** అసలే మండు వేసవికాలం. ఒక ప్రక్క ఉక్కపోత మరో ప్రక్క ఊహించని రీతిలో ఎండలు తీవ్ర ఉష్ణోగ్రతలతో ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ప్రతి గురువారం ఏలేశ్వరంలో జరిగే వారపు సంతలకు కార్మికులు కర్షకులు తో పాటు గిరిజన మండలాల గ్రామాల నుంచి తమ ఫలసాయాలను అమ్ముకోవడానికి, నిత్యవసర వస్తువుల కొనుగోలుకు వేల సంఖ్యలో తరలివస్తుంటారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా బయట తిరుగుతున్న కార్మిక,కర్షక,వ్యవసాయ కూలీల వంటి కష్టజీవులకు వడదెబ్బ నుండి విముక్తి కలిగించడానికి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయబాబు ఆర్థిక సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ పంపిణీ కార్యక్రమం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రజానీకం దాహం తీర్చుకొని,సంతృప్తిగా మజ్జిగని స్వీకరించారని పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యులు సంతోషం వెల్లుబుచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి గొల్లజీరావు, డివివి సత్యనారాయణ, ప్రముఖ జియాలజిస్ట్ సన్నాఫ్ తిరగటి రామారావు,రౌతు సహదేవుడ, చిదంబరం, రుచి ఫుడ్స్ అధినేత కృష్ణ, సంఘం కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు వరుపుల చిట్టిబాబు, కోట శ్రీనివాస చక్రవర్తి,కోరాడ నారాయణరావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## డయేరియా ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గోపాలపురం,పెన్ పవర్ మార్చ్ 20 :**మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ధైర్య బారిన పడిన విషయం తెలిసిందే.స్థానిక పెద్దగూడెంలో డయేరియా వ్యాధి వ్యాపించిన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించారు.పెద్దగూడెంలోని మురికి నీటి కాలువలు, రహదారుల శుభ్రత త్రాగునీటి ట్యాంకులు వంటి వాటిని స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రజలకు నీరు అందించే త్రాగునీటి ట్యాంకులను తరచు శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగే మురికి నీటి కాలువల పూడికతీత చెత్తచెదారం తొలగింపు మురికి నీటి నిలువలు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పారిశుద్ధ్యం గురించి స్థానికంగా ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా వచ్చి ఇక్కడ పరిస్థితిని సమీక్షించడంతో అధికారులు బెంబేలెత్తిపోతున్నారు.ఏ రకమైన సంవత్సరం లేకుండా కలెక్టర్ పరిస్థితిని సమీక్షిస్తూ ఉండడంతో ఏ ఇబ్బందులు ఎదురవుతాయోనని భయాందోళనకు గురవుతున్నారు.

## స్మార్ట్ మీటర్లుతో మాబ్రతుకులు చీకటి

# విద్యుత్ మీటర్ రీడర్లు ఆందోళన

### అమలాపురం సూపరిండెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వినతిపత్రం అందించిన యూనియన్ నాయకులు






**అమలాపురం స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ మార్చి20:**సంస్థను నమ్ముకుని 23 సంవత్సరాల నుండి విద్యుత్ మీటర్ రీడింగ్లు తీస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటు జీవనం సాగిస్తున్నారు. వేలాది మంది కుటుంబాల పొట్ట కొడుతున్నారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురు వారం అమలాపురం సూపర్డెంట్ ఆఫ్ ఇంజినీరర్, డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు మీటర్ రీడర్స్ తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న సందర్భంలో మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోయే ప్రమాదం వుంది అన్నారు. విద్యుత్ సంస్థను నమ్ముకొని గత ఇరవై మూడు సంవత్సరాలనుండి స్పాట్ బిల్లింగ్ చేసుకొని చాలీచాలని జీతాలతోసంస్థను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నాము అని, ఇప్పుడు తమ మనుగడే ప్రశ్నార్ధకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తమ కుటుంబాలకు న్యాయం చేయమని వినతిపత్రం ఇచ్చామని యూనియన్ నాయకులు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అమలాపురం యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్ పి.నాగబాబు, వైస్ ప్రెసిడెంట్ ఆర్.రాజు,సెక్రటరీ తోట ప్రసాద్,కె. లక్ష్మణ్ అన్ని మండలాల విద్యుత్ మీటర్ రీడర్లు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా అంతర్జాతీయ రంగుల దినోత్సవం

- ఆకట్టుకున్న చిన్నారుల రంగుల ప్రదర్శన





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 20 :** ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ఆవరణలో అంతర్జాతీయ రంగుల దినోత్సవ వేడుకలు ప్రీ ప్రైమరీ చిన్నారులచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆధ్వర్యంలో మార్చి 21న జరగబోయే రంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎరుపు మరియు తెలుపు రంగుల ప్రాముఖ్యత గురుంచి రంగుల ప్రదర్శన ద్వారా చిన్నారులకు వివరించారు. ఈ సందర్బంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ రంగులు మన జీవితంలో ఆనందం, చిరునవ్వు, వినోదం మరియు అర్ధాన్ని పంచుతాయని అన్నారు. ప్రజల జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన విషయాల్లో ఒక్కటైన రంగుల ప్రాముఖ్యత గురించి చిన్నారులకు వివరించడం జరిగిందని తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత మాట్లాడుతూ ఎరుపు రంగు ఉత్సాహం, జీవితాన్ని సూచిస్తుందని, తెలుపు రంగు దయ,స్నేహం మరియు సాంస్కృతిక ప్రశంసలను ప్రోత్సహించే హృదయపూర్వక సందర్భమని, వీటి ద్వారా పిల్లలు విలువైన సామాజిక నైపుణ్యం నేర్చుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ పి.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, సుధా, ఆషారాణి, వరలక్ష్మి, అనంతలక్ష్మి, దుర్గ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ ఉత్తమ సేవా పరిష్కారం అందుకున్న యువజంట ఫిజియోథెరపీ డాక్టర్ మోహిత్ సీత






**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 20:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన ఇంద్రజాలకులు ఫిజియోథెరపిస్టు మోహిత్ సీతలు వారి కల్యాణానికి ముందు 100 రోజుల సేవా కార్యక్రమాలు చేసినందుకు డొక్కా సీతమ్మ సేవసమితి వారు డొక్కా సీతమ్మ ఉత్తమ సేవ పురస్కారంతో స్థానిక మ్యాజిక్ హౌస్ లో అవార్డుతో గురు వారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు పిల్ల నాగ శ్రీదేవి, కన్వీనర్ వల్లెం రాజేష్,సభ్యులు పిల్లా శేషారత్నం,తొగరు ఉదయ్ లు పాల్గొని యువ జంట ను అభినందించారు.

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ సీజ్




**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 20:**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు చేసిన పోలీసులు ఆత్రేయపురం మండలం నార్కెడి మిల్లి గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇసుక లోడ్ వేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము ట్రాక్టర్ ను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్ లో యూనిట్ ఇసుక ఉందని తెలిపారు.

## పిచ్చుకలను సంరక్షించుకోవడానికి భావితరాలు కృషి చేయాలి







**గోకవరం పెన్ పవర్ మార్చి 20 :** స్థానిక సంజీవయ్య నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ పిచ్చికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు సి. హెచ్ కె బాబాజీ రెడ్డి పిచ్చుకలు ఇళ్ళ వద్ద ధాన్యం, బియ్యం, మొదలైన గింజలు తినడానికి కేవలం వాటర్ బాటిల్, చెక్క గరిటెలు ఉపయోగించి తయారుచేసిన ఒక పరికరాన్ని పాఠశాలలో ప్రదర్శించారు. అంతరించిపోతున్న పిచ్చుకల జాతిని సంరక్షించడానికి భావితరాలు కృషి చేయాలని బాబాజీ రెడ్డి అన్నారు .పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వెంకటరమణ మాట్లాడుతు పాఠశాల స్థాయి నుండే పర్యావరణ పరిరక్షణపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని బాబాజీ మాస్టారు తయారుచేసిన పరికరం పిచ్చుకల సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు పి. మాణిక్యం, కె. జ్యోత్స్న, వై . సుమతి, ఎస్ .కుమార్, ఎన్. ఉమామహేశ్వరరావు, సిహెచ్. అబ్బులురెడ్డి ఉన్నారు.

## విద్యాభివృద్ధికి, విద్యాలయాల ఏర్పాటుకు సహకరించండి

- మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్
- ఇప్పటికే నివేదికలు సిద్ధమయ్యాయని,త్వరలో అమలుకు చర్యలు తీసుకుంటామని హామీ



**గోకవరం/కోరుకొండ పెన్ పవర్ :** రాజానగరం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యాలయాల ఏర్పాటుకు సహకారం అందించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ను కలిసి ఎమ్మెల్యే బలరామకృష్ణ వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచే రాజానగరాన్ని విద్యాసంస్థలకు నిలయంగా మారుస్తానని ఎమ్మెల్యే బలరామకృష్ణ హామీ ఇస్తూ వచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయకుండా అమరావతి వెళ్లిన ప్రతిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ను కలిసి రాజనగరం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి అవసరమైన పలు అంశాలను నివేదికల రూపంలో అందిస్తూ వచ్చారు. తాజాగా మరోసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కలిసి రాజనగరం నియోజకవర్గంలో విద్యా రంగానికి సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాలల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటికే అధికారులు ప్రాథమిక నివేదికలను తయారు చేసి అందించిన విషయాన్ని గుర్తు చేశారు. పాలిటెక్నిక్ , ఐటిఐ కళాశాలలను ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లోకేష్ ను ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు. ఇక రాజానగరం, కోరుకొండ మండలాల్లోని విద్యార్థులు డిగ్రీ వంటి ఉన్నత విద్యను అభ్యసించడానికి రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తుందన్నారు. రాజానగరం, కోరుకొండ మండలాల్లో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసి తద్వారా ఆయా మండలాల్లోని గ్రామాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకారం అందించాలని మంత్రి లోకేష్ విన్నవించారు. దీనికి సంబంధించి ప్రాథమిక నివేదిక ఇప్పటికే అధికారులు ప్రభుత్వానికి అందించిన విషయాన్ని ఎమ్మెల్యే బత్తుల తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచే డిగ్రీ కళాశాల ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజనగరం నియోజకవర్గంలో నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేయాలని మంత్రి లోకేష్ ను ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు. ప్రభుత్వ విధానం ప్రకారం ప్రతి మండలంలోనూ ఒకటి కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల, మరొకటి ప్రత్యేకంగా బాలికల కోసం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. రాజానగరంలోని రాజానగరం, శ్రీకృష్ణపట్నం, దివాన్ చెరువు ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ను అభ్యర్థించారు. కోరుకొండ మండలం గాదరాడలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వినతులపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాజానగరం నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజనగరం నియోజకవర్గ ప్రజల విద్యాభివృద్ధి కోసం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పడుతున్న తపనను , ప్రత్యేక శ్రద్ధను అభినందించారు. విద్యాలయాల ఏర్పాటుకు, విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## అంగనవాడి కార్యకర్తలకు, పోషన్ భీ,పడాయి బీ శిక్షణ కార్యక్రమము.....



రంపచోడవరం సిడిపిఓ సంధ్యారాణి.

**దేవీపట్నం,పెన్ పవర్,మార్చ్20:**దేవిపట్నం మరియు రంపచోడవరం మండలలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకి పోషణ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం ప్రారభించి ఉన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం రంపచోడవరం ఏపీ ఆర్ జూనియర్ కాలేజ్ లో నిర్వహించడం జరుగుతుందని,అంగన్వాడీ కార్యకర్తలకి నవచేతనా,ఆధార్ శిలా అనే అంశంపై శిక్షణ తరగతులు ఉంటాయి అని సిడిపిఓ సంధ్య రాణి తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 22వ తేదీ వరకు జరుగుతాయి అని రంపచోడవరం సి.డి.పి.ఓ అన్నారు.

## బలభద్రపురం గ్రామాన్ని కాపాడండి...

అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి..




**అనపర్తి,పెన్ పవర్,మార్చి 20:** వందల సంఖ్యలో క్యాన్సర్ బారిన పడుతున్న బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రజలను రక్షించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఇటీవల దాదాపుగా 200 మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడటం చాలా ఆందోళనకరమైన విషయమన్నారు. ఏ ప్రాంతంలోను లేని విధంగా ఒకే గ్రామంలో రెండు నుండి మూడొందల మంది క్యాన్సర్ బారిన పడి ఇప్పటికి 30 మంది మరణించడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. దీనికి కారణం గత ప్రభుత్వ హయాంలో జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అప్పటి ఎమ్మెల్యే అవినీతితో నెలకొల్పిన గ్రాసిం ఇండస్ట్రీ అనే ఒక కెమికల్ ఇండస్ట్రీ వలననే అని ఆ గ్రామస్దులు అభిప్రాయపడుతున్నారన్నారు. సల్ఫ్యూరిక్ యాసిడ్, కాస్టిక్ సోడాలాంటి దాదాపు 56 రకాల కెమికల్స్ ఆ పరిశ్రమ నుండి ఉత్పత్తి కావడం దానివలనే ఇటువంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారు. ప్యాక్టరీకి సంబంధించిన ముడిసరుకు , ఉత్పత్తుల రవాణా నిమిత్తం వందలాది వాహనాలు గ్రామంలో ప్రయాణించడం వలన వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వస్తుంది. అంతేకాక ప్యాక్టరీ వలన జలకాలుష్యం కూడా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేకసార్లు కోరినప్పటికీ పర్యావరణ శాఖ ఏ విధమైన శ్రద్ధ అక్కడ చూపించడం లేదన్నారు.
ఇంతమంది క్యాన్సర్ బారిన పడినందున ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని అక్కడ ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి దీనికి కారణాలను తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకంగా పర్యావరణశాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని సభ ద్వారా కోరుకుంటున్నానన్నారు.

## నోటిని శుభ్రంగా ఉంచుకోండి..

- సిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ రెడ్డి..




**అనపర్తి పెన్ పవర్ మార్చ్ 20 :**నోటిని ఆరోగ్యం గా ఉంచుకోవటం ద్వారా... శరీరాన్ని, మనస్సు ను ఆరోగ్యం గా ఉంచుకోవచ్చు అని అనపర్తి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. రామ గుర్రెడ్డి అన్నారు. వరల్డ్ వారల్ హెల్త్ డే సందర్బంగా అనపర్తి ఏరియా హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ రోజు జరిగిన ఈ కార్యక్రమం లో ఆసుపత్రి డెంటల్ సర్జన్ డాక్టర్ సిహెచ్. ఎస్ భాగ్యలక్ష్మి పేషెంట్స్ కి ఉచితంగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మశ్రీ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ తరుణ్, డాక్టర్ కోటేశ్వరి, డాక్టర్ అమృత, డాక్టర్ చారి, నర్సింగ్ సూపరింటెండెంట్ సరోజినీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డికే. దుర్గా ప్రసాద్.... ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదవారికి అండగా ముదునూరి మురళీ కృష్ణంరాజు

- 5వేల రూపాయల ఆర్థిక సాయం





**ప్రతిపాడు, పెన్ పవర్, మార్చి 20 :** మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన బల్ల బాబి భార్య నూకరత్నం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ఏం ఏం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఏ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు వారిని పరామర్శించి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసి మెరుగైన వైద్యం గురించి డాక్టర్స్ తో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కోలా తాతబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు ,కోన బాబ్జి , జువ్వల దొరబాబు , దాడి పుత్రయ్య , పెంద్యాల అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లేట్లెట్స్ పెంచే బొప్పాయి ఆకులు తింటున్న వానరం

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 20 :** ఆకలితోనూ, రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం కోసం బొప్పాయి ఆకులను తింటున్న వానరం.



అడవిలో జీవించే వానరాలు ఆకులు,అలములు, పండ్లు, కాయలు తింటూ జీవిస్తూ ఉంటాయనే సంగతి అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో డెంగ్యూ ఫీవర్ వచ్చిన మనుషులలో ప్లేట్లెట్స్ కౌంట్ పడిపోవడం వైద్యం కోసం లక్షలాది రూపాయలు ధార పోయడం చూస్తేనే ఉన్నాం. కొన్ని సందర్భాలలో కొందరికి రికవరీ కావడం లేదా ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం వింటూనే ఉన్నాం. ఏజెన్సీ ప్రాంతంలో నాటు వైద్యం చేసే వైద్యులు బొప్పాయి ఆకుల రసం సేవిస్తే ప్లేట్లెట్స్ కౌంట్ పెరుగుతుందని, సేవించిన పలువురు రికవరీ అయ్యారని అంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో డెంగ్యూ ఫీవర్ కోసం వైద్యం చేయించుకుంటూనే, వైద్యులకు తెలియకుండా బొప్పాయి రసం తాగిన సంఘటనలు అనేకం ఉన్నాయని అంటున్నారు. మార్కెట్లో కూడా బొప్పాయి ఆకుల రసం అమ్మకాలు సాగడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చునని పలువురు అంటున్నారు. మనిషి కన్నా తెలివైన వానరాలు రోగనిరోధక శక్తిని పెంచుకోవడం కోసం బొప్పాయి, వివిధ రకాల ఆకుల చిగుర్లు తింటూ ఉంటాయని వనమూలిక వైద్యులు అంటున్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ చొరవతో మండపేట.దుళ్ళ రోడ్డుకు తాత్కాలిక మోక్షం.



**మండపేట పెన్ పవర్. మార్చ్ 20:**మండపేట.దుళ్ళ రోడ్డు అద్వాన్నం గా మారడంతో గత ఏడాది నవంబర్ లో రూ.30.00 లక్షలతో అత్యవసర మరమత్తులు పనులు చేపట్టుటకు మంజూరు అయ్యాయని
అంచనాల కమీటీ చైర్మన్, మండపేట ఎమ్మేల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. ఆర్%ఏ%బి అధికారులు టెండర్లు పిలవగా గుత్తేదారులు ముందుకు రాలేదన్నారు. దీంతో ఈ నెల 15 వ తేదిన జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో ఆర్%ఏ%బి అధికారులతో తను మాట్లాడినట్లు చెప్పారు. ఏడిద రోడ్డులో వెళ్ళే ప్రజల అనేక ఇబ్బందుల పడుతూన్నరని వారి ఇబ్బందుల దృష్ట్యా రోడ్డుని తాత్కలింగా మరమత్తులు వెంటనే చేపట్టలాని అంచనాల కమీటీ చైర్మన్, మండపేట ఎమ్మేల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం నుండి తాత్కలికంగా మరమత్తులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

# అంగన్వాడీలకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణా కార్యక్రమం






**గంగవరం, పెన్ పవర్, మార్చి 20:**అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహారం అమలుపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీల సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ సిహెచ్ లక్ష్మి అన్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ సీడీపీ ఓ కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్ కు పోషణ్ బి పడాయి బి కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రాథమిక విద్యా పోస్టాహారం ప్రతిష్ట అమలకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. వీటిని గ్రామస్థాయిలో అంగన్వాడి వర్కర్స్ విజయవంతంగా అమలు చేయాలని ఆమె సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి జయలక్ష్మి గంగవరం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలో గల అంగన్వాడి వర్కర్సు పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తిలో కోరా సేవలు మరువలేనివి



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 20 :** కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది, దివంగత కోరా భాస్కర నారాయణమూర్తి స్మృతి చిహ్నంగా నిర్మించిన హాలులో వారి చిత్రపట ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం కాకినాడ బార్ అసోసియేషన్ లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. .

మాజీ లోకసభ స్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి వంటి మహానుభావులతో నారాయణమూర్తి కలిసి పని చేశారని, న్యాయవాద వృత్తిలోనే కాకుండా పలు సేవా కార్యక్రమంలో ఆయన భాగస్వాములయ్యారని తెలిపారు. ఆయన మరణంతారం కాకినాడ బార్ అసోసియేషన్ భవనంలో వారి కుటుంబ సభ్యులు స్మృతికి చిహ్నంగా నిధులు అందజేయడం సంతోషదాయకమని పలువురు న్యాయవాదుల పేర్కొన్నారు.. ఈ సందర్భంగా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు గోకుల కృష్ణ, జీవీ కృష్ణ ప్రకాష్, జవహర్ అలీ, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబెర్ నరహరిశెట్టి రవికృష్ణ, కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తింటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి చెక్కా శ్రీనివాసరావు, నారాయణమూర్తి జూనియర్ న్యాయవాదులు కే వి వి చలపతి, మంగా వెంకటశివ రామకృష్ణ, కుటుంబ సభ్యులు ప్రభాకర్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు..

## జి జి హెచ్ లో వార్డులు తనిఖీలు చేసిన సూపరింటెండెంట్

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 20 :** గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నందు గలన్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, న్యూరాలజీ,పీడియాట్రిక్ సర్జరీ, న్యూరాలజీమరియు క్యాజువలిటీ నందు తనిఖీలు నిర్వహించారు. ఆర్ ఐ సియూ నీ పరిశీలించి అచట ఉన్న రోగులకు అత్యవసర చికిత్స అందు విధానమును పరీక్షించి, వైద్యులకు మరియు నర్సులకు తగు సూచనలు చేసినారు. ఈ వార్డులలో బయో మెడికల్ వేస్ట్ సెగ్రిగేషన్ పరిశీలించడము జరిగినది.ఈ వార్డులలో రోగులతో వారికి అందుతున్న సేవలు నిమిత్తము అనగా వైద్యులు మరియు సిబ్బంది రోగులతో ప్రవర్తించి తీరు, అందుతున్న వైద్యం, ఆసుపత్రిలో సేవలకు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా? ఆసుపత్రిలో పెట్టు భోజనము నాణ్యత కలిగి ఉన్నదా లేదా, ఆసుపత్రిలోని పరిశుభ్రత ప్రమాణములు ఎలా ఉన్నవి? ఆరా తీయడం జరిగినది. ఆసుపత్రిలో మందులు ఉచితంగా అందిస్తున్నారా లేదా బయటకు ఏమైనా కొనుక్కోవడానికి రాస్తున్నారా? అని ఆరా తీశారు. రోగులు,వారి సహాయకులు




అందరూ ఆసుపత్రిలో సేవలు సంతృప్తికరంగా కలవని ఎవరూ డబ్బులు అడగటం లేదని మందులు అన్ని ఉచితంగా ఇస్తున్నారని చెప్పడం జరిగినది. ఈ తనిఖీల్లో డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ విటల్, డాక్టర్ శ్రీనివాసన్, నర్సింగ్ గ్రేట్ టు జయశ్రీ మరియు ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సులు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ భారీ విరాళం.




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 20 :** గ్రామీణాభివృద్ధి పథకము,ఆరోగ్య ప్రమాణాలు పెంచడంలో భాగముగా సామాజిక భాధ్యత క్రింద గురువారము జిల్లా కలక్టరు షాన్ మోహన్ సగిలికి రూ.36.85 లక్షల చెక్కును యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ కుమార్ దుగ్గల్ అందజేయడం జరిగింది. సుమారు రూ.20.00 లక్షలు సూర్యారావుపేటలోని త్రాగునీటి ఫిల్టర్ మిడియని మార్చుటకు వెచ్చించడానికి , రూ.16.85 లక్షలు ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో న్యూరాలజి డిపార్టుమెంటులోషెడ్ ను నిర్మించేందుకు ఈ నిధులు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమములో కలక్టరుతో పాటు జాయింట్ కలక్టరు రాహుల్ మీనా, ముఖ్య ప్రణాళికాధికారి త్రినాధ్, యూనివర్సల్ బయో ఫ్యూయల్స్ జనరల్ మేనేజర్ వసంతరావు, కన్సల్టెంట్ డాక్టర్ నాగేంద్రకుమార్ పాల్గొనడం జరిగినది.

# ఈవీఎం ల భద్రతకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 20 :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్.రాజేశ్‌బీ కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్.అప్పారావు (బీఎస్పీ), బి.జయప్రకాష్ (కాంగ్రెస్), కె. కృష్ణమోహన్(ఆప్), ఆర్. వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు(భాజపా),
టి.ఈశ్వరరావు( సీపీఎం), ఎ. సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రకాష్ కు ఆటో యూనియన్ సభ్యులు పరామర్శ.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 20 :**మండపేట పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ ను పలు ఆటో యూనియన్ల సభ్యులు గురువారం పరామర్శించారు. ప్రకాష్ తల్లి అనంతలక్ష్మి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండపేట పట్టణంలోని కరుణామాయ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సన్మాల ధనరాజు, ఐక్య కార్యకరణ ఆటో యూనియన్, గణేష్ ఆటో యూనియన్ ఐక్యత ఆటో యూనియన్ గొల్లపుంత సభ్యులందరు ఆయన్ని పరామర్శించారు. ఆటో యూనియన్ నాయకులు
దివంగత చుండ్రు అనంత లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సన్మాల ధనరాజు, కనికెళ్ళ ప్రసాద్, సవరపు చంద్రం, కట్టింగా వెంకట్రావు, సన్మాన వెంకన్న, తాతపూడి విజయ్, అనంతరపు హరి, వీధి రాజు, పలివెల అచ్చిరాజు, రామచంద్రపురం డివిజనల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు పెనుముచ్చి బాబు సుకుమార్ , మండపేట పట్టణ ఆటో యూనియన్ల ఆటోకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో జడ్జి పూజలు

**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 20:** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారిని పిఠాపురం కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. విజయరామేశ్వరి గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితుల బృందం ఆమెకు ఆశీర్వచనం చేసి ప్రసాదాన్ని అందజేశారు.



## కుందురు విద్యార్థి ప్రతిభ.

**కె గంగవరం పెన్ పవర్ మార్చి20:**కె గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన గోపి ఏడుకొండలు కుమారుడు గోపి సత్య నిశాంత్ అనే విద్యార్థి గేట్ పరీక్షలో 142 ర్యాంకు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచాడు ఇంటర్లో 976 మార్కులు సాధించాడు.జేఈఈ మైన్స్ లో 563 ర్యాంకు వచ్చింది తరువాత ఐఐటి అడ్వాన్సు పరీక్ష లో ప్రతిభ కనబరిచి ఇండోర్లో ఐఐటి సీట్ సాధించాడు తర్వాత 20 లక్షల రూపాయల వార్షిక వేతనంతో ఉద్యోగం సంపాదించాడు ఏడాది చేసిన తరువాత ఇంకా చదువుకోవాలని లక్ష్యంతో ఆ ఉద్యోగానికి స్వస్తి చెప్పి ఏడాది నుంచి శిక్షణ పొందుతూ ఐఈఎస్ సాధించాలని లక్ష్యంతో చదువుకుంటున్నాడు అందులో భాగంగా రాసిన గేటు పరీక్షలో 142 ర్యాంకు సాధించాడు.ఇతను ప్రతిభ ను పలువురు అభినందిస్తున్నారు.



# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి..





**-కిర్లంపూడి మండలం బిజెపి నూతన అధ్యక్షుడు,శరకణం రాజబాబు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి20:**కిర్లంపూడి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శరకణం రాజబాబు అన్నారు.కిర్లంపూడి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శరకణం రాజబాబు అన్నారు.గురువారం మండల కేంద్రమైన కిర్లంపూడి ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పలువురు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో రాజబాబుకు అభినందన సభ ఏర్పాటు చేశారు.కిర్లంపూడి మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు యడాలి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు శరకణం రాజబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు తమపై ఎంతో నమ్మకం ఉంచి కిర్లంపూడి మండలానికి అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా, జగ్గంపేట నియోజకవర్గంలో కిర్లంపూడి మండలాన్ని భారతీయ జనతా పార్టీని అగ్రస్థానంలో నిలబడతానని రాజబాబు అన్నారు.జగ్గంపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు.ఆయన పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. భారతీయ జనతా పార్టీలో పార్టీకి సేవ చేసిన వారికి పదవులు తనంతట అవే వరిస్తాయి అనడానికి శరకం రాజబాబు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గండి కొండలరావు, మట్టా మంగరాజు,బిజెపి నాయకులు కంతా కాశీ విశ్వనాథం, దొడ్డా అప్పారావు, బాలిన వెంకటేశ్వరరావు, జ్యోతుల దుర్గాప్రసాద్, బుద్ధ సత్యనారాయణ, కోనేటి శ్రీనివాసరావు,పసుపులేటి సత్తిబాబు, ఆడారి రామచంద్రరావు, బొడ్డేటి బాబురావు, కాళింగి రాఘవమ్మ, విశ్రాంతి నీటిపారుదల శాఖ ఉద్యోగి పెంటకోట మూర్తి,దాడి ఉమామహేశ్వరరావు, దాడి పెద్ద బుజ్జి, జనసేన నాయకులు గంధం ప్రభాకర్,పలువురు నాయకులు బిజెపి నాయకులతో పాటు రాజబాబు సన్నిహితులు పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

**శాసనసభలో వనమాడి కొండబాబు**



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 20 :**ప్రకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోతున్న మత్స్యకారుల మెకనైజడ్ ఫిషింగ్ బోట్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రస్తావించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సముద్రంలో వేట చేయు మెకనైజెడ్ బోట్లు కాకినాడ జిల్లాలో 395 మరియు మోటరైజెడ్ బోట్లు 3694 ఉన్నాయిని, ఇటీవల కాలంలో సముద్రంలో సంభవించు ప్రకృతి వైపరీత్యాల వల్ల మరియు అగ్ని ప్రమాదాల వలన కొన్ని బోట్లు పూర్తిగా నష్టపోవుట జరిగినదిని, దీని వలన బోటు యజమాని ఆర్థికంగా చాలా నష్టపోవుట జరుగుతున్నదని, ఈ పరిస్థితి నుండి మత్స్యకారులను రక్షించుటకు ఒక సమగ్రమైన ఇన్సూరెన్స్ పాలసీ అవసరమని, పాండిచ్చేరి గవర్నమెంట్ జీవో నెంబర్:15 జూన్ 1, 2009 ద్వారా మత్స్యకారుల బోట్లకు ఇన్సూరెన్స్ పథకమును అమలు చేస్తుందని, ఈ పథకంలో భాగంగా జీవో ఎంఎస్ నెంబర్ : 02/ఎఫ్.వై జూన్ 2,2023 ద్వారా మత్స్యకారుడు తన బోటుకు చెల్లించిన ప్రీమియం నుండి 90 శాతం వెనుకకు పొందుట జరుగుతుందిని, ఈ పథకం ద్వారా పాండిచ్చేరి ప్రభుత్వం 15 హెచ్.పి లేదా అంతకంటే ఎక్కువ ఇంజన్ సామర్థ్యం కలిగిన అన్ని బోట్లకు వర్తింప చేస్తుందని, ఈ పథకం వలన బోటు యజమానులకు ఆర్థికపరమైన భద్రత కలుగుతుందని, పాండిచ్చేరి ప్రభుత్వం ప్రస్తుతం యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ మరియు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, కాబట్టి ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని యాంత్రిక పడవలకు వర్తింప చేయడానికి గల అవకాశాలు పరిశీలించి కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా ఈ పథకం అమలు చేసి బోటు యజమానులకు వారి బోట్లకు సంబంధించి ఇన్సూరెన్స్ భద్రత కల్పించాలని కోరుచున్నామని పేర్కొన్నారు.

# ఎస్సీల వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదంపై హర్షం



**పెన్ పవర్, మార్చి 20:** ఎస్సీల వర్గీకరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్తచిట్టిబాబు హర్షం వ్యక్తంచేశారు.దీనిపై చిట్టిబాబు ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు గ నాయకత్వంలో ఎస్సీలందరికీ సమానత్వం చేకూరుతుందని సమాజంలో ఉన్న అసమానతలకు స్వస్తి పలికే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎస్సీల్లో ఎన్ని ఉపకులాలు ఉన్నా అందరం సోదర భావంతో ముందుకు సాగిపోతామని కష్ట నష్టాల్లో కలిసి జీవిస్తామని చిట్టిబాబు అన్నారు.వర్గీకరణ నిమిత్తం ఎమ్మార్పీఎస్ గట్టి పోరాటం నిర్వహించిందని ఇందు నిమిత్తం మంద కృష్ణమాదిగకు మండల ఎంఆర్పిఎస్ నాయకులకు ధన్యవాదములు తెలియజేస్తూ రాబోయే కాలంలో ఎస్సీల ఐక్యమత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూపించాలని అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలతో ముందుకు సాగిపోవాలని ఆయన అన్నారు.

# చలివేంద్రం ప్రారంభం





**టీ నర్సాపురం, పెన్ పవర్, మార్చి 20:** కృష్ణాపురం పంచముఖ హనుమాన్ దేవాలయం సెంటర్ లో బంజారా భజరంగీ భేరి మరియు భూక్యా గోపయ్య, సక్రమ్మ ఫౌండేషన్ సంయుక్తంగా నడుపుతున్న చలివేంద్రంను బోడా దృత్విక్ నాయక్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం బాటసారులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సంఘ మహిళా నాయకురాలు, ఉపాధ్యాయురాలు భూక్యా నాగమణి మాట్లాడుతూ వేసవికాలంలో వడ దెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా పానీయాలు, పళ్ళ రసాలు, చిరుధాన్యాల జావలు లాంటివి తాగాలని సూచించారు. మనుషుల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లే మూగజీవాలైన పశువులు, పక్షుల కోసం కూడా నీటి వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు.

సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే నాలుగు మంచి పనులు చేయాలనే భూక్యా గోపయ్య ఆశయాల సాధనలో భాగంగా బాటసారుల దాహార్తిని తీర్చేటందుకు ఈ చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అవకాశం ఉన్నమేరకు పక్షుల కోసం కూడా నీటి వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో భూక్యా భిగన్నాధం, తేజావత్ వెంకన్న, భూక్యా కృష్ణ, జరభల రమేష్. జరభల కృష్ణ, భూక్యా నాగరాజు, భూక్యా ధనలక్ష్మి, భూక్యా భద్రమ్మ. జరభల రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రులకు గర్వకారణం అరకు కాఫీ

- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 20 :**ఆంధ్రులకు గర్వకారణం అరకు కాఫీ అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ ఆవరణలో గల ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీ బ్రాండ్ అరకు కాఫీ ని ఆయన ఆస్వాదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు కాఫీ అనేది ఆర్గానిక్‌గా పెరిగే, అద్భుతమైన రుచిని కలిగిన కాఫీ అని ఈ కాఫీ ప్రత్యేకత సున్నితమైన సువాసన, మృదువైన రుచికలిగిఉండి, సహజమైన పద్ధతిలో ఉత్పత్తి జరుగుతుంది అని,

ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన ఈ అరకు కాఫీ, ఆంధ్రులకు, భారతీయలకు గర్వం కారణంగా నిలుస్తోందని తెలియజేసారు. అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,సభాపతి, ఉప సబాపతులకు,ధన్యవాదములు తెలియజేసారు.

# సొసైటీ జనరల్ బాడీ సమావేశం వాయిదా





**టీ,నర్సాపురం, పెన్ పవర్, మార్చి 20:**టి నరసాపురం సొసైటీ సహకార సంఘం నందు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే సొసైటీ జనరల్ బాడీ సమావేశానికి కేవలం 13 మంది రైతులు హాజరు కావడంతో నిర్వహించవలసిన సమావేశం వాయిదా వేసినట్లు టీ నర్సాపురం సొసైటీ చైర్మన్. మాధవి మూర్తి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార సంఘం నందు సుమారు 3,120 మంది సభ్యులు ఉండగా అందులో కేవలం 13 మంది సభ్యులు మాత్రమే హాజరు కావడంతో కనీసం హాజరు సభ్యులు కూడా రాకపోవడంతో ఈ సభను వాయిదా వేసుకున్నట్లు మరల నిర్వహించే సమావేశాన్ని ముందుగా రైతులకు కాన్వాసింగ్ ద్వారా తెలియపరుస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి డిసిబి బ్యాంక్ మేనేజర్ చిట్టి బొమ్మ శ్రీనివాస్, సూపర్వైజర్ కాశగాని రామకృష్ణ, సొసైటీ కార్యదర్శి. మిండ అగస్టీన్ తో పాటు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాసేన రాజేష్ కు పలువురు పరామర్శ





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 20 :** మండలంలోని ఉత్తర కంచి గ్రామనికి చెందిన అంతర్జాతీయ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు,టిడిపి అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ ను పలువురు కూటమి నాయకులు,మహాసేన రాజేష్ అభిమానులు పలువురు పరామర్శించారు.మహాసేన రాజేష్ తండ్రి సరిపెళ్ల సాధుసుందర్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం ఉత్తరకంచిలో సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేష్ మహాసేన మాట్లాడుతూ నా తండ్రి మృతితో దుక్క సాగరంలో ఉన్న నన్ను నాకు ఎంతో ఓదార్పునిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, మంత్రి లోకేష్ కు,మంత్రులకు కూటమి నాయకులకు,వివిధ ప్రముఖలకు మహాసేన కుటుంబానికి అయన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పెనుమూరులూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్,మాజీ మంత్రి పీతల సుజాత,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం,టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు కొల్లాబత్తుల అప్పారావు,బూరిగ ఆశీర్వాదం, మహాసేన సభ్యులు,అధిక సంఖ్యలో మహాసేన రాజేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సీఈవో జీకే వీధిలో పర్యటన

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉమ్మడి జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో రికార్డుల నిర్వహణ మరింత మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల ద్వారా వర్మీ కంపోస్టును, డ్రై వేస్ట్ ను తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవో పి ఆర్ డి పాపారావు, ఏవో ఇమ్మానియేల్, పంచాయతీరాజ్ ఏఈ జ్యోతి బాబు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.

-మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 20:** ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి.
-మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు.
కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 20: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించే సబ్సిడి రుణాలను నిరుద్యోగులు సద్వినియోగించుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు పిలుపునిచ్చారు. వివిధ వ్యాపారాల ఏర్పాటుకు పొందేందుకు ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటి బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులతోపాటు 10 వ తరగతి, ఆ పైన డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉంటున్న 21 నుండి 60 సంవత్సరాల వయసు లోపు వారు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ , రేషన్ కార్డు వంటి పత్రాలతో కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందెందుకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని లక్ష రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు 40 నుండి 50 శాతం వరకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందన్నారు. జనరిక్ మందుల షాపు కు 8 లక్షల రూపాయల వరకు 50% సబ్సిడీతో కూడిన రుణాలను కూడా కార్పొరేషన్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చంటిబాబు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఆర్థికంగా వెనుకబడిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బీసీ లకుఅధిక ప్రాధాన్యత ఇవ్వడం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు.

# వైసిపి బలోపేతానికి తమ వంతు కృషి.

-ముద్రగడను కలిసిన వైసీపీ నాయకులు.





**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి:20:** ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి తమ కృషి చేయడమే కాకుండా, ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా ముద్రగడ గిరిబాబును గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చేస్తామని. ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంమైన కిర్లంపూడిలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును ఏలేశ్వరం పట్టణానికి చెందిన కౌన్సిలర్లు సుంకర హైమావతి రాంబాబు, సామంతుల హైమావతి సూర్య కుమార్ లు గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.
కార్యకర్తలను, నాయకులను కలిసిన అనంతరం గిరిబాబు మాట్లాడుతూ మీకు ఏ కష్టం వచ్చినా నేను మీకు తోడుగా ఉంటానని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని గిరిబాబు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీరందరూ గతంలో ఎంతో కష్టపడి పని చేశారని పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు పార్టీ గుర్తింపు ఇవ్వడమే కాకుండా, మీకు పార్టీ అండగా ఉంటుందని, నేనెప్పుడూ మీ అందరికీ తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. గిరిబాబును భద్రవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేసి త్వరలోనే గ్రామంలో వైసిపి ఆత్మీయక కలయిక ఏర్పాటు చేస్తామని గిరిబాబుకు నాయకులు తెలియజేశారు

# గంధం బోసు హత్యపై విచారణ తెలపాలని ధర్నా



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మార్చి 20 :** మండలంలోని తాటి యాకులగూడెం గ్రామానికి చెందిన గంధం బోసు హత్యపై కారకులైన వారిని తెలపాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గురువారం ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్ద సుమారు గంటన్నర సేపు రాష్ట్ర రోకో నిర్వహించారు. గంధం బోసు మృతికి కారకులైన వారిని వెంటనే గుర్తించి తెలపాలని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావుని డిమాండ్ చేశారు. దీనికి ఆయన స్పందించి త్వరలోనే నిజం నిర్ధారణ చేయనున్నట్లు ఆయన తెలిపారు .దీనితో కుటుంబీకులు, గ్రామస్తులు సానుకూలంగా ధర్నా విరమించుకున్నారు. పోలీసులు ట్రాఫిక్ ని కంట్రోల్ చేయడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి.





-జగ్గంపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ.

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి20:** కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ అన్నారు. కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శరకణం రాజబాబు కు గురువారం మండల కేంద్రమైన కిర్లంపూడి ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పలువురు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కిర్లంపూడి మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు యడాలి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. ఆయన పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. భారతీయ జనతా పార్టీలో పార్టీకి సేవ చేసిన వారికి పదవులు తనంతట అవే వరిస్తాయి అనడానికి శరకం రాజబాబు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గండి కొండలరావు, మట్టా మంగరాజు, బిజెపి నాయకులు కంఠా కాశీ విశ్వనాథం, దొడ్డా అప్పారావు, బాలిన వెంకటేశ్వరరావు, జ్యోతుల దుర్గాప్రసాద్, బుద్ధ సత్యనారాయణ, కోనేటి శ్రీనివాసరావు,పసుపులేటి సత్తిబాబు, ఆదారి రామచంద్రరావు, బొడ్డేటి బాబురావు, కాళింగి రాఘవమ్మ, విశ్రాంతి నీటిపారుదల శాఖ ఉద్యోగి పెంటకోట మూర్తి,దాడి ఉమామహేశ్వరరావు, దాడి పెద్ద బుజ్జి, జనసేన నాయకులు గంధం ప్రభాకర్,పలువురు నాయకులు బిజెపి నాయకులతో పాటు రాజబాబు సన్నిహితులు పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యెహొవా నామమును సత్యమైన ప్రకటన చేయాలి






**పెనుమంట్ర(పెనుగొండ),పెన్ పవర్,మార్చి 20:** యేసుక్రీస్తు నామమును సత్యమైన ప్రకటన సెరాపుల వలె చేయడమే పరలోకపు స్తుతి ఆరాధన అని క్రైస్ట్ ఫెలోషిప్ చర్చ్ పాస్టర్ డెన్ని ఇజ్రాయిల్ అన్నారు. పెనుగొండ మండలంలోని చినమల్లం గ్రామం నందు పాస్టర్ సిహెచ్ దానియేలు ఆధ్వర్యంలో బుధవారం పెనుగొండ మండలం ఫెలోషిప్ పాస్టర్స్ యూనియన్ ప్రోత్సాహంతో నూతన మందిర ప్రారంభోత్సవము, పరలోకపు స్తుతి ఆరాధన ఘనంగా నిర్వహించారు. ముందుగా నూతన మందిరాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి.ఇజ్రాయిల్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితంలో అద్భుత క్రియల గురించి, దేవుడు చేసిన మేలును సంభాషణ చేయడం స్తుతి ఆరాధనలో భాగమని అన్నారు. ఏసుక్రీస్తు చేసిన కార్యములు విన్నవాటిని సాక్ష్యముగా తెలియ పరచాలని ఆయన అన్నారు. సత్యసంబంధమైన ఆరాధన చేయుటయే దేవునికి స్తుతి కలుగుతుందని అని తెలిపారు. పరలోకపు స్తుతి ఆరాధన ద్వారా మానవులందురు దేవుడు కలగజేసిన రక్షణ తోనే ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితిలోనికి యేసుక్రీస్తు నిలబెడతారని ఆయన బోధించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రవికుమార్, జి.డేవిడ్ పాల్, పెనుగొండ మండల ఫెలోషిప్ అధ్యక్షులు డి.ఆనంద్ రావు, ఎఫ్. ఎఫ్. సి. ఐ ప్రెసిడెంట్ మోజేష్, పాస్టర్ చిన్నయ్య,జర్నలిస్ట్ శేఖర్ మరియు పెనుగొండ మండల ఫెలో షిప్ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు.



**గోకవరం పెన్ పవర్ మార్చి 20 :** స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాసు, డాక్టర్ బి సి హెచ్ సుమిత్రానందన్, మానవ హక్కుల ఫౌండేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె ఇందిరా, మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఝాన్సీ ల బృందం సందర్శించి హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వనజ కుమారితో భేటీ అయ్యారు. ఈ భేటీలో తూర్పు గోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ రాజానగరం నియోజకవర్గ మానవ హక్కుల ఫౌండేషన్ కన్వీనర్ కరాసు శివరామకృష్ణ, జగ్గంపేట నియోజకవర్గం మానవ హక్కుల ఫౌండేషన్ కన్వీనర్ బత్తిన రాజు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పెనుగొండ సత్యానందం ఆధ్వర్యంలో హాస్పటల్లో రోగులకు అందుతున్న సౌకర్యాలు రోగులకు ఉన్న హక్కులు తదితర అంశాలపై సూపరింటెండెంట్ డాక్టర్ వనజ కుమారితో చర్చించారు. అనంతరం హాస్పటల్లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇంటర్నల్ పిటిషన్ కమిటీ ప్ ఏర్పాటు చేయాలని దీనిపై చర్యలు చేపట్టాలని కోరుతూ దానికి సంబంధించిన పలు జీవోలు డాక్టర్ వనజా కుమార్ కి అందజేశారు. కమిటీలో మానవ హక్కుల ఫౌండేషన్ లో పనిచేస్తున్న ఇద్దరు సభ్యులకు స్థానం కల్పించాలని,మిగులు సభ్యులను సంబంధిత సిబ్బందితో నియమించాలని ఈ కమిటీ ప్రతినెల పర్యవేక్షిస్తుందని, ప్రధానంగా మహిళలు పనిచేస్తున్న సంస్థలు ,కార్యాలయాలలో మహిళలపై వేధింపులు నిరోధానికి ఈ కమిటీ పని చేస్తుందని తక్షణం తగు చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వనజ కుమారి కమిటీ నియామకానికి తగు చర్యలు చేపట్టి ఉన్నతాధికారులకు ఆమోద కోసం పంపించడం జరుగుతుందని జాతీయ మానవ హక్కుల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి దాస్ కు తెలిపారు.

# అల్లూరి జిల్లాలో నాటు సారా పై ఉక్కు పాదం సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

- సారా తయారీపై 14405 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించండి
- నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నవోదయం 2.0
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ మార్చి 20.** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నవోదయం 2.0 జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి నాటు సారా నివారణపై రెవెన్యూ,అటవీశాఖ,పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నాటు సారా తయారీ దారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని సూచించారు. నాటు సారా నివారణకు గ్రామస్తులు,ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని తెలియజేసారు. గ్రామ మండల స్థాయి,డివిజన్ స్థాయిలో ప్రత్యేకాధికారులను నియమిస్తామన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో నాటు సారా నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. తయారీ దారులు గ్రామస్తులు నివారణకు సహకరించకపోతే నాటుసారా తయారు చేసే గ్రామాలకు ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని గ్రామస్తులకు వివరించాలన్నారు.
సారా తయారీని విడిచి పెట్టిన తయారీ దారులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బెల్లం సరఫరా దారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. సారా తాయారు చేసే గ్రామాలను ఎ. కేటగిరీగాను,తాయారీ, పంపిణీ చేసే గ్రామాలను
బి.కేటగిరీ గ్రామాలుగాను,సారా వినియోగించే గ్రామాలను
సి.కేటగిరీగాను విభజించాలన్నారు. అటువంటి గ్రామాలపై దాడులు చేసి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. నాటు సారా వినియోగంపై కలిగే నష్టాలను చెడు ప్రభావాన్ని వినియోగదారులకు వివరించాలన్నారు. గ్రామాలలో పూర్తి స్థాయిలో సారా తాయారీ,వినియోగం లేదని అధికారులు చర్చించి సారా రహిత గ్రామంగా ప్రకటించాలని చెప్పారు. సారా తయారీపై 14405 టోల్ ఫ్రీ
నంబరుకు సమాచారం అందించాలన్నారు.
అనంతరం నవోదయం ప్రచార రథాన్ని ప్రారంభించారు.
జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గంజాయి మాదిరిగానే నాటు సారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సారా తయారీ చేసే కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు.




ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుజిత్ సింగ్,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ పి.నాగ రాహుల్,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని. ఎక్సైజ్ ఎన్ ఐలు,పర్చువల్గా రంపచోడవరం వె ఓ కె. సింహచలం,పాడేరు ఐ.టి.డి.ఏ ఇన్చార్జి పి.ఓ,జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, చింతూరు పి.ఓ అపూర్వ భరత్,రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు,గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి.ఎస్.కుమార్, డివిజనల్ ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో భేటీ ఎం.పీ భరత్

- ఆనందపురం జంక్షన్ వద్ద ఎన్ హెచ్ 16 లోకి ప్రవేశ ర్యాంప్‌ను పునఃరూపకల్పన
- వైజాగ్-ఖరగ్‌పూర్ బీచ్ కారిడార్ ప్రాజెక్టుకు చర్చలు
- ఆనందపురం జంక్షన్ వద్ద నిరంతరం అవుతున్న ట్రాఫిక్ అంతరాయాలు
- చెక్ పెట్టేలా పునఃరూపకల్పన చేయాలి అని మంత్రి ని కోరిన ఎం.పీ.భరత్
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీని పెంచేందుకు
- కేంద్ర ప్రభుత్వం సాయం చేయాలి అని కోరిన ఎం.పీ.

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం,మార్చి 20 : విశాఖపట్నంలో కనెక్టివిటీని పెంచడం మరియు ట్రాఫిక్ రద్దీని తగ్గించడం లక్ష్యంగా కీలకమైన రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై చర్చిం చడానికి ఎం.పీ.భరత్ న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. విశాఖపట్నం నగరం వేగంగా అభివృద్ధి చెందడం మరియు పెరుగుతున్న వాహనాల రాకపోకలను పరిగణనలోకి తీసుకుని, ట్రాఫిక్ రద్దీని తగ్గించాల్సిన తక్షణ అవసరాన్ని ఎంపీ.భరత్ ప్రస్తావించారు. కీలకమైన విమానయాన కేంద్రంగా మారనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీని పెంచడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కి తెలియజేశారు ఆనందపురం జంక్షన్ వద్ద ఎన్ హెచ్16 లోకి ప్రవేశ ర్యాంప్‌ను పునఃరూపకల్ప న చేయాలి అని, ప్రస్తుత డిజైన్ గణనీయమైన ట్రాఫిక్ అడ్డంకులకు కారణమవుతోందని మరి యు బాగా ప్రణాళికాబద్ధమైన పునఃరూపక ల్పన ట్రాఫిక్ అంతరాయాలను తగ్గిస్తుంది అని అందుకు అనుగుణంగా హైవే అధికారులకు సూచనలు ఇవ్వాలి అని కేంద్ర మంత్రికి ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి చేసారు.ప్రస్తుతం డి పి ఆర్ దశలో ఉన్న వైజాగ్-ఖరగ్‌పూర్ బీచ్ కారిడార్ ప్రాజెక్టుకు సంబంధించి చర్చలు జరిపినట్టు ఎం పీ భరత్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు లక్ష్యం తీరప్రాంత కనెక్టివిటీని పెంచడం, పర్యా టకాన్ని ప్రోత్సహించడం మరియు తూర్పు తీర ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను మెరుగుప రచడం అని, అందుకు తగిన మార్పులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి అని ఆయ న కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయా ల అభివృద్ధికి మంత్రి నితిన్ గడ్కరీ సానుకూ లంగా స్పందించారు అని ఎంపీ.భరత్ తెలిపా రు. ప్రధానమంత్ర నరేంద్ర మోడీ నాయకత్వం లో ఎన్.డి.ఏ.ప్రభుత్వం విశాఖపట్నం ప్రజల ఆ కాంక్షలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి రహ దారి మౌలిక సదుపాయాలను అందించ డంపై దృష్టి సారించిందని పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా ఎం.పీ.భరత్ మాట్లాడుతూ, విశాఖపట్నం ఒక ప్రధాన ఆర్థిక మరియు పర్యా టక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది అందుకు హైవే కనెక్టివిటీ ఎంతో కీలకం. భోగా పురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాం తానికి గేమ్-ఛేంజర్ అవుతుంది మరియు రోడ్డు కనెక్టివిటీ బాగా ప్రణాళికాబద్ధంగా మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలి. విశాఖపట్నం మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. మన నగ రానికి ఉత్తమ అభివృద్ధి ప్రాజెక్టులను తీసుకు రావడానికి మరియు ప్రజల అవసరాలను స మర్థవంతంగా తీర్చడానికి నేను కృషి చేస్తూనే ఉంటాను అని అన్నారు..



# మూడవ దశలో 7378 కిలోల గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం








- 8 మాసాల్లో గంజాయి సమూల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాం
- గంజాయి అక్రమ వ్యాపారాలతో ఆస్తులను సంపాదిస్తే జప్తు చేస్తామన్న రేంజ్ డి.ఐ.జీ
- మూడవ దశలో 7378 కిలోల గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం
- అక్రమ రవాణా, సరఫరా, వినియోగానికి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన డీఐజీ
- విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జీ గోపీనాథ్ జట్టి

క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మార్చి 20 :విశాఖపట్నం రేంజ్ పరిధిలో గడిచిన 8 మాసా ల్లో గంజాయి%వ% సమూల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టడంతోపాటు, వాటి మూలాలను గుర్తించి బాధ్యులైన వారిని కూడా నిందితులు గా చేర్చామని, గంజాయి అక్రమ వ్యాపారాల లో ఆస్తులు కూడబెట్టిన వ్యక్తులను గుర్తించి, వారి ఆస్తులను జప్తు చేస్తున్నామని విశాఖప ట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ మార్చి 20న తెలిపారు.శ్రీకాకుళం జిల్లా లావేరు మండ లం పాత కుంకాం గ్రామంలో మూడు జిల్లాల్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన గంజాయిని నిర్వీర్యం చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పాల్గొన్నారు. 226 గంజా యి కేసులలో సీజ్ చేసిన 7378 కిలోల గంజా యిని డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రేంజ్ డీఐజీ గారు నిర్వీర్యం చేశారు. ఆంధ్రప్రదేశ్ డైర క్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ హరీష్ కుమార్ గుప్త, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, శ్రీకాకుళం, విజ యనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పోలీ సులు వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న గం జాయిని మార్చి తేదీ న శ్రీకాకుళం జిల్లా, లావే రు మండలం, పాత కుంకాం గ్రామ పరిధిలో ఉన్న రైన్ బో ఇండస్ట్రీ వద్ద డ్రగ్ డిస్పోజల్ కమి టీ ఆధ్వర్యంలో రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి గారు, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మా ధవ్ రెడ్డి వారు సంయుక్తంగా గంజాయి నిర్వీ ర్యం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.డి.ఐ.జీ గోపీ నాథ్ జట్టి, ఐపిఎస్ మాట్లాడుతూ - యువత మత్తు పదార్థాలకు బానిసై అమూల్యమైన జీవి తాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. విశాఖప ట్నం రేంజ్ పరిధిలో గడిచిన కొద్ది రోజుల్లో వివిధ కేసులలో పట్టుబడిన, స్వాధీనం చేసుకున్న గంజాయిని నిర్వీర్యం చేయడం జరుగుతుంద న్నారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం, విజయ నగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో మొత్తా నికి 226 కేసులలో 7378 కేజీల గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరంలోని రేంజ్ పరిధి లో మొదటి దశలో అనకాపల్లి జిల్లాలో జనవరి నెలలో 34,419 కేజీల గంజాయి, 39.4 లీటర్ల హాషిష్ ఆయిల్, రెండవ దశలో ఏఎస్ఆర్ జిల్లా ల్లో ఫిబ్రవరి నెలలో 3075 కేజీల గంజాయి ని, 25.5 లీటర్ల హాషిష్ ఆయిల్ నిర్వీర్యంచేయడం జరిగిందన్నారు. మూడవ దశలో నేడు శ్రీకాకు ళంలో డిస్పోజల్ చేస్తున్నామన్నారు. గడిచిన 8 నెలల కాలంలో గంజాయిని పూర్తి స్థాయిలో నిర్మూలన చర్యలలో భాగంగా 524 కేసులలో 31768 కేజీల గంజాయిని, 12.05 లీటర్ల హాషిష్ ఆయిల్, 372 వాహనాలు సీజ్ చేసి 2050మంది నింతుల్ని అరెస్టు చేయా అంద లో 575 మంది ఇంటర్ స్టేట్ నిందితులు ఉ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు ప్రణ ళికలో రేంజ్ పరిధిలో గల ఒడిస్సా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయి అక్రమ రవాణా జరుగుతుంది అని గుర్తించి 24 అంతర్ రాష్ట్ర సరిహద్దుగా, 15 జిల్లాల సరిహద్దుగా ప్రధాన చెక్ పోస్టులను ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాలకు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. గంజాయి సాగుని నియంత్రించేందుకు ప్రత్యామ్నాయ పంటల గాను 4.68 ప్లాంట్ లో 22 రకాల విత్తనాలను 11 ఎకరాలకు రబీ సీజన్లో రైతులకు అందజేసా మన్నారు. ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా 20 మండలాల్లో 10,256 రైతులు పంటలను పండించేందుకు మొగ్గు చూపుతున్నారు అని తెలిపారు. అదే విధంగా రాజ్మా చిక్కుడు విత్తనాలు 4496 కింటాలు విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. డ్రోన్ కెమె రాల నిఘా ఏర్పాటు చేసి 327 గ్రామాల్లో 90 ఎకరాలు గంజాయి సాగుని గుర్తించి నిర్వీర్యం చేయడం జరిగిందని, ఇలాంటి గంజాయి సాగుకి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. గంజాయిని అక్రమం గా రవాణా చేస్తున్న 34 అంతర్ రాష్ట్ర ముఠాని 21, అంతర్ జిల్లాల ముఠాలను పట్టుకొని వాట్లో 467 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిందితులు గా గుర్తించడం జరిగిందని, వారిపై ఇప్పటికే కేసులను నమోదు చేశామన్నారు. వీరిలో 49 మంది పై పిడి యాక్టు, 1031 నిందితులపై గంజాయి సస్పెక్ట్ షీట్స్ తెరవడం జరిగిందని పేర్కొన్నారు. గంజాయి రేంజ్ పరిధిలో పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు సంకల్పం పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 5 లక్షల మంది విద్యార్థులు యువతకు చైతన్యం కల్పిం చి, ప్రతి పాఠశాలలో కళాశాలలో డ్రాప్ బాక్స్ ను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల యొక్క సమా చారాన్ని ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నా మని తెలిపారు. 23 గంజా కేసుల్లో 40 మంది న్యాయ స్థానాల్లో శిక్షలు ఖరారు కాగా, సుమా రు 20మందికి 20 సంవత్సరాలు కఠిన కారాగా ర శిక్షలు విధించారన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా ట్రైల్ జరిగే చర్య లు తీసుకుంటామని అన్నారు. గంజాయి అక్రమ రవాణా ద్వారా ఆస్తులు సంపాదించిన వారి అక్రమ సంపదని చట్ట ప్రకారం జప్తు చేయడం జరుగుతుందని, ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో ఒక్క కేసులోను, విజయనగరం జిల్లాలో మరో కేసులో ఆస్తులు జప్తు చేయడం జరిగిందన్నారు. రేంజ్ పరిధిలో గంజాయి వినియోగిస్తూ పట్టుబ డిన 86 మందిని డి-అడిక్షన్ కేంద్రాలకు పంపిం చి కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందని, విని యోగానికి సరఫరాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని, వాటి వలన అనేక దుష్ప్రభావాలు అనర్థాలు కలుగుతాయని వాటి జోలికి వెళ్లి అమూల్యమైన జీవితాన్ని నాశన ము చేసుకోవద్దని ఈ సందర్భంగా రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఏఎస్పీ అంకిత సూరన, పి.శ్రీనివాసరావు, డిఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో క్రీడా కిట్లు పంపిణీ

- నిరుపేద ఆడపిల్లలు చదువుకు మరియు క్రీడా ప్రోత్సాహకు
- వివిధ రంగాలలో రాణించేందుకు ప్రోత్సాహం

ములగాడ, పెన్ పవర్, మార్చి 20 :జీవీఎంసీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 40 వార్డ్ గాంధీగ్రామ్ ప్రైమరీ మరియు సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో గురువారం నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ పర్యవేక్షణలో బాల బాలికలకు క్రీడా కిట్లు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ న్న కలి ప్రాజెక్టు గత 60 సంవత్సరాల నుంచి ఆర్థికంగా వెనుకబడిన బాలికలకు క్రీడల్లో ముందుకు రా ణించాలని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఈ తర హా ప్రోత్సాహాలు అందజేయడం అందరికీ తెలిసి న విషయమేనని ఆయన అన్నారు. బాలికలు ఆత్మస్థైర్యాన్ని మరింత దృఢ సంకల్పంతో ముందుకు అడుగులు వేయాలని ఉన్నత చదు వుల్లోనూ మరియు పలు క్రీడల్లో వాళ్ళని రాణి స్తున్నామని తెలిపారు. పాఠశాల విరామ సమ యంలో సెల్ఫ్ డిఫెన్స్ ,పరుగు పందాలు తది తర క్రీడల్లో నైపుణ్యం వచ్చేలా మహిళ ఉపా ధ్యాయులు ద్వారా శిక్షణ ఇస్తున్నామని ఆయన అన్నారు. ఈ ఎన్జీవో ద్వారా పాఠశాలలో బాలి కలకు క్రీడాకిట్లు బాలురుకు నోట్ బుక్స్ అం దజేశారని పలికారు. క్రీడా కిట్లు తీసుకున్న విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## సెల్ టవర్లకు త్వరితగతిన కనెక్షన్లు ఏర్పాటు చేయండి

- అటవీ అనుమతులకు ప్రత్యేక డి.ఎల్.సి ఏర్పాటు
- నెట్ వర్క్ సంస్థలకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశం





పాడేరు,పెన్ పవర్ మార్చ్ 20. అల్లూరి జిల్లాలో సెల్ సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగు పరచాలని, నిర్మాణాలు పూర్తైన సెల్ టవర్లకు ఆప్టికల్ ఫైబర్ లైన్లు వేసి కనెక్షన్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ నెట్ వర్క్ సంస్థలను ఆదేశించారు.గురువారం మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ నెట్ వర్క్ సంస్థలతో జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ,సెల్ టవర్ల కోసం అనేక గ్రామాల నుండి దరఖాస్తులు అందుతున్నాయన్నారు.

ఈ నేపథ్యంలో ముందుగా మంజూరైన సెల్ టవర్లను పనిచేసే స్థితికి తీసుకు రావాలని ఆదేశించారు.కొన్ని చోట్ల రహదారి సౌకర్యం లేనందున సెల్ టవర్ స్థలాన్ని మార్చాలని అడుగుతున్నారని,దీనిపై నెట్ వర్క్ సంస్థ,రెవిన్యూ,అటవీ శాఖలు జాయింట్ సర్వే నిర్వహించి ఫీజిబిలిటి పరిశీలించాలని,ఒకవేళ మార్చవలసి వస్తే మంజూరైన గ్రామంతో పాటు ఎన్ని గ్రామాలకు సెల్ సిగ్నల్ వస్తున్నది,ఎన్ని కుటుంబాలు లబ్ది పొందుతున్నదీ సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించారు.బి.ఎస్.ఎన్.ఎల్ కు మంజూరైన 941 సెల్ టవర్లకు 604 పూర్తయ్యాయని,మిగిలిన 337 ప్రాంతాలలో సెల్ టవర్ల నిర్మాణం పూర్తికనప్పటికీ ఆప్టికల్ ఫైబర్ కనెక్షన్లు ఇవ్వలేదని,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఐతే పూర్తి అయినా 604 లో కొన్ని పని చేయటం లేదని ఫిర్యాదులు అందుతున్నందున వాటి జాబితా అందజేస్తామని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు.జియో నెట్ కు సంబంధించి 520 టవర్లు మంజూరు కాగా 437 పనిచేస్తున్నాయని,మిగిలినవి వివిధ దశలలో ఉన్నందున వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఎయిర్ టెల్ నెట్ వర్క్ కు సంబంధించి 139 మంజూరు కాగా 130 పూర్తయ్యాయని అందులో 76 పని చేస్తున్నాయని మిగిలిన వాటికి వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు.వీటన్నిటినీ వర్షాకాలం ముందుగానే మే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సెల్ టవర్ల నిర్మాణంలో ఎక్కడైనా అటవీ అనుమతులు అవసరం ఉంటె వాటి పరిష్కారానికి ప్రత్యేక డి.ఎల్.సి ని ఒక వారంలో నిర్వహించి క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.రహదారి సదుపాయం లేక సెల్ టవర్ల నిర్మాణాలు ఆగిన గ్రామాలు అక్కడి జనాభా ప్రాతిపదికన (ఎన్ఆర్ఇజిఎస్) కింద రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గల 4500 గ్రామాలు సెల్ సిగ్నల్ పరిధిలోకి రావాలని,సెల్ సిగ్నల్ లేని గ్రామాలను గుర్తించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ,సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్,ఎపి ఫైబర్ జిల్లా ప్రతినిధి నాయుడు, జియో ప్రతినిధి సత్య ప్రసాద్, బిబివిఎన్ఎల్,బిఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సామర్థ్య నిర్మాణ కమిషన్ - ఆస్పిరేషనల్

భారత్ సహకార బృందం - వీక్షిత్ పంచాయతీ చొరవ స్థానిక పాలనను బలోపేతం చేయండి




పాడేరు,పెన్ పవర్ మార్చి 20.అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో పంచాయతీ స్థాయిలో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ చొరవలో భాగంగా,పాడేరు,హుకుంపేట, మండలాల్లోని ఎంపిక చేసిన పంచాయతీలు,డి.గొండూరు, జికె మండల్లో, ఒకరోజు దార్శనిక వర్క్‌షాప్ నిర్వహించబడింది.రాబోయే 100 రోజులకు దార్శనికత మరియు రోడ్‌మ్యాప్‌తో పంచాయితీ యొక్క ఆకాంక్షలు మరియు అభివృద్ధిని ఊహించాలని అభివృద్ధి ప్రణాళిక సామర్థ్య నిర్మాణం పట్ల సహకార మరియు భాగస్వామ్య విధానాన్ని సులభతరం చేయడానికి ఈ వర్క్‌షాప్ నిర్వహించబడింది.

ఈ వర్క్‌షాప్‌లో డిజిపిఓ, డిఎల్‌పిఓ పాడేరు,ఎంపిడిఓ, ఇఓ పిఆర్ %డ% ఆర్‌డి మరియు ఎన్నికైన ప్రతినిధులు (సర్పంచ్,వార్డు సభ్యులు), పంచాయతీ సిబ్బంది (కార్యదర్శి మరియు సహాయ సిబ్బంది),జిపిపిఎఫ్‌టి సభ్యులు(హెడ్ మాస్టర్, ఎస్‌హెచ్‌జి గ్రూప్ లీడర్లు) ఆస్పిరింగ్ భారత్ సహకార బృందం (నారాయణ రెడ్డి %డ% చైతన్య రెడ్డి) వంటి కీలక భాగస్వాములు భాగస్వామ్య భవిష్యత్తును ఊహించి, రాబోయే 100 రోజులకు కార్యాచరణ ప్రణాళిక మరియు రోడ్‌మ్యాప్‌ను గుర్తించారు.

# గంటల వ్యవధిలో హిజ్రా హత్య కేసు ఛేధింపు





- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ అభినందన

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 20 :** అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, బయ్యవరం గ్రామం, కశింకోట మండలం, డైట్ కళాశాల, నాగార్జున సిమెంట్స్ సమీపం, తాళ్ళపాలెం గ్రామం వద్ద మహిళా శరీర భాగాలు లభ్యమైన సంఘటనను హిజ్రా హత్య కేసు గంటల వ్యవధిలో పోలీసులు ఛేదించారు. ఈ ఘోరమైన ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, క్రైమ్ నెంబర్ మరియు సెక్షన్ ఆఫ్ లా 52/2025 యు/ఎస్ 103(1), 238(బి) బిఎన్ఎస్ చట్టం 2023,కేసును నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాలకు వెళ్తే మార్చి 18, వీఆర్ఓ నుండి సమాచారం తీసుకున్న ఎస్ హెచ్ ఓ కశింకోట పోలీస్ స్టేషన్ మరియు అతని బృందం కలిసి బయ్యవరం గ్రామంలోని అండర్ బ్రిడ్జ్ వద్దకు వెళ్ళారు. అక్కడ వారు ఒక మహిళ యొక్క నడుము నుండి కింద భాగం మరియు ఆమె కుడి చేయి కనుగొన్నారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి మరియు ఇతర సీనియర్ అధికారులు పై విషయం తెలిసిన గంటలో సంఘటనా స్థలాన్ని సందర్శించి, సదరు నేర స్థలం వివరంగా పరిశీలన చేసినప్పుడు అది మహిళా శరీరం అని, ఆమె చేతి గాజులు, కాళ్ళ మెట్లు, మరియు ఒక టాటూ గుర్తు ఉన్నట్లు గుర్తించారు. తదుపరి పై విషయమై పోలీస్ శాఖ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయగా సదరు శవంను దీపుఏదిలీప్ కుమార్ వయస్సు సుమారుగా 35 సంవత్సరాలు, ట్రాన్స్‌జెండర్ గా గుర్తించినారు. తరువాత, విచారణలో హత్య చేసిన నిందితుడు దుర్గ ప్రసాద్ఏ బన్నిగా నిర్ధారించారు. బన్ని మరణించిన దీపుతో గత నాలుగు సంవత్సరాలగా సంబంధంలో ఉన్నాడు. మరియు మృతురాలి క్యారెక్టర్ పై అనుమానం ఉండి మరియు నిందితుడు రెండవ వివాహం చేసుకోవాలనే ఉద్దేశ్యం కూడా ఉండి, మృతురాలి ఆభరణాలు కూడా పొందాలనే ఆశతో ఆమెను క్రూరంగా చంపి, అనంతరం ఆమెను ముక్కలగా కోసాడు. మరణించిన వ్యక్తి అన్ని శరీర ముక్కలను పోలీసులు క్షణాల్లో ఛేదించారు. నిందితుడు మార్చి 19 సాయంత్రం 18:30 గంటలకు కశింకోట మండలంలోని విసన్నపేట గ్రామం వద్ద పట్టుబడ్డాడు.

స్వాధీన పరుచుకున్న ఆస్తులు :

మృతురాలి మరియు నిందితుడి సెల్ ఫోన్లు, సంఘటన స్థలంలో నుండి నిందితుడి డబ్బు మరియు బట్టలు, మృతురాలి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియాతో మాట్లాడుతూ..ఈ దురదృష్టకర ఘటనలో హత్యకు గురైన దీపు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే హిజ్రా సమాజానికి నిందితుడికి కఠిన శిక్షల పడేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కేసులో సీనియర్ పోలీస్ అధికారులు సూచనలు సలహాలతో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో పోలీసులు 8 బృందాలుగా ఏర్పడి గంటల వ్యవధిలోనే సంచలనం సృష్టించిన హత్య కేసును ఛేధించాయని, 8 దర్యాప్తు బృందాలను, సీసీటీవీ కెమెరాలు, టవర్ డంప్, క్లూస్ టీం, కల్వర్టులు, నిందితుడిని అరెస్ట్ చేసిన బృందాన్ని ఈ కేసు దర్యాప్తులో భాగం పంచుకున్న అధికారులను అభినందించారు. ఈ మీడియా సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, కసింకోట ఇన్స్పెక్టర్ ఏ.స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి గూటికి చేరినవిశాఖ వైసిపి కార్పొరేటర్లు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ టిడిపి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు
- ఎట్టకేలకు నాటకీయ పరిణామాలకు తెర దించిన
- ఎమ్మెల్యే వెలగపూడిరామకృష్ణ బాబు.ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చ్ 20:**రాష్ట్ర మంత్రి ,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విశాఖ నగర ఎమ్మెల్యే లు వెలగపూడి రామకృష్ణ,గణబాబ.పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో విశాఖ నగర టీడీపీ,జనసేన పార్టీలలో చేరిన విశాఖవైసిపి కార్పొరేటర్లు. కెల్ల సునీత13వ వార్డ్,గేదెల లావణ్య నాగరాజు 17 వ వార్డ్,భూపతిరాజు సుజాత73 వార్డు.చల్లా రజిని 54 వ వార్డ్ .ముర్రు వాణి 57 వ వార్డు.జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆదేశాలతో విశాఖ నగర జనసేన అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ సమక్షంలో జనసేన పార్టీ లో చేరిన కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్36 వార్డ్.

## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

- అంతరించిపోతున్న పిచ్చుకల సంరక్షణసు ప్రజలు బాధ్యతగా చేపట్టాలి







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 20 :**ముఖ్యఅతిథి జి.వి.ఎం.సి అడిషనల్ కమిషనర్ ఆర్.సోమన్నారాయణ జేడీ ఫౌండేషన్లి ఆధ్వర్యంలో సీ.బీ.ఐ మాజీ జేడీ వి వి లక్ష్మీనారాయణ పిలుపు మేరకు అం తర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా శివాజీ పాలెంలో జి.వి.ఎం.సి శివాజి పార్క్ లో పల పిచ్చుకలకు వరి కంకులు, నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జివిఎంసి అడిష నల్ కమిషనర్ ఆర్ సోమన్నారాయణ మాట్లా డుతూ అంతరించిపోతున్న పిచ్చుకలను సంర క్షణ చేయడం ప్రజలు బాధ్యతగా చేపట్టాలని కోరారు ఈసందర్భంగా ఫౌండేషన్ చేపడుతు న్న పలు కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు విశిష్ట అతిథి గా పాల్గొన్న పి ఆర్ ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్యావ రణ పరిరక్షణలో పక్షులు ముఖ్య భూమిక పోషి స్తాయని వాటిని రక్షించుకోవాలని కోరారు, పార్క్ లోపల వివిధ రకాల ఆకృతులలో వున్న వరి కంకులను ,నీటి పాత్రలను చెట్లకు సభ్యులు ఏర్పాటు చేశారు.

ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూడి అను ,స్థానికులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 20 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 20 :** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం, ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన పూజ జరిపించారు. స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి రాష్ట్ర గిరిజన జాతర

- ఏప్రిల్ 1 నుండి పాడేరులో రాష్ట్ర స్థాయి మెగా క్రికెట్ టోర్నీ.
- విజేతలకు మొదటి బహుమతి రూ.1.20లక్షలు, షీల్డ్, రెండో బహుమతి రూ.60వేలు షీల్డ్, బెస్ట్ టీమ్ కు రూ. 20వేలు షీల్డ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రూ. 15వేలు,షీల్డ్
- ఎంట్రీలకు ఈనెల 26వరకు గడువు ఎంట్రీ ఫీజు రూ.3వేలు





**పాడేరు,పెన్ పవర్ మర్చి 20.**అల్లూరి జిల్లా గిరిజనలు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి రాష్ట్ర గిరిజన జాతర సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే,ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ చైర్మన్ గౌరవనీయులు,శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏప్రిల్ 1 నుండి రాష్ట్ర స్థాయి మెగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు కొంటా దుర్గారావు,సిదరి రాంబాబు, బాకురు మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టోర్నీలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ1.20లక్షలు,షీల్డ్,ద్వితీయ బహుమతి రూ.60వేలు,షీల్డ్, బెస్ట్ టీమ్ కు రూ.20వేలు షీల్డ్,మ్యాన్ ఆఫ్ ద సిరీస్ కు రూ.15వేలు,షీల్డ్ తో పాటు వ్యక్తిగత పెర్మర్మెన్స్ బహుమతులు ఒక్కో విభాగానికి రూ.5వేలు,షీల్డ్ , ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ధ మ్యాచ్ షీల్డ్ అందజేస్తామని చెప్పారు.క్రికెట్ సిమెంట్ పిచ్ పై మేట్ వేసి పీస్ బాల్ తో ఆడిస్తామన్నారు.క్రికెట్ కిట్ టోర్నీ నిర్వాహక కమిటీ వద్ద అందుబాటులో ఉంటుందన్నారు.

ఈ టోర్నీలో పాల్గొనే ఆసక్తి గల క్రికెట్ జట్లు రూ.3వేలు ఎంట్రీ ఫీజు చెల్లించి టోర్నీలో పాల్గొనాలన్నారు.ఎంట్రీలు నమోదుకు ఈనెల 26వరకు గడువు ఉందన్నారు.మరిన్ని పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించండి 8919854104, 916302694492,93477 97008

# ఏప్రిల్ 8 న అప్పన్న వార్షిక కళ్యాణం





- వివిధ డిపార్ట్మెంట్ల వారితో కళ్యాణ ఏర్పాట్లుపై చర్చలు
- ఆలయ అధికారులతో పాల్గొన్న ఈవో. కె.సుబ్బారావు

**సింహచలం, పెన్ పవర్, మార్చి 20 :** శ్రీ వరాహా లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఏప్రిల్ 8న వార్షిక కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా సంప్రదాయ బద్దంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది అత్యంత వైభవంగా జరిపించనున్నారు. ఇందులో భాగంగా ఉగాది పర్వదినం రోజున ఆలయంలో పెళ్లిరాట వేయనున్నారు. అదే రోజు నుంచి స్వామి పెళ్లి పనులు ప్రారంభించనున్నారని ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసచార్యులు తెలియజేశారు.

ఏప్రిల్ 8న రాత్రి 8గంటలకు రథోత్సవం, 10.30 గంటలకు కళ్యాణోత్సవం జరిపించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆలయ ఈవో కె. సుబ్బారావు ఆయా ఉత్సవాలకు సంబంధించి వైదిక వర్గాలతో కలసి చర్చించి, చేయవలసిన ఏర్పాట్లు పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, బండారు రాంబాబు ఇతర అధికారులతో చర్చించారు. ప్రధానంగా భక్తుల రాకపోకలు, స్వామిని సులభతరంగా భక్తులు దర్శించుకోవడానికి అవసరమైన ఏర్పాట్లపై వైదిక వర్గాల నుంచి సలహాలు స్వీకరించారు. గత ఉత్సవాల నిర్వహణ, అమలు ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమన్వయ సమావేశానికి ఏసీపి, గోపాలపట్నం సిఐ అప్పారావు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై అప్పలనాయుడు మెడికల్ డిపార్ట్మెంట్, డాక్టర్. రామిరెడ్డి ఏపీ ఈపీడీసీఎల్ ఏఇ రామనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ, ఫైర్ డిపార్ట్మెంట్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ఆలయఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సుబ్బారావుతో సమావేశమై స్వామివారి కల్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో డిఈఓ ఎస్ రాధా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, బండారు రాంబాబు, దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఆనంద్ కుమార్, రాజేంద్రకుమార్, పిల్లా శ్రీనివాస్, డిఈ హరి, సూరిబాబు, ఏఈ తాతాజీ, పర్యవేక్షణ అధికారులు వి జివిఎస్ కే ప్రసాద్, పాలూరి నర్సింగరావు, రాజ్యలక్ష్మి శ్రీనివాసరావు, ప్రసన్నలక్ష్మి, తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వివిధ డిపార్ట్మెంట్ అధికారులను దేవస్థానం సిబ్బందిని స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా దిగ్విజయం చేయాలని కోరారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ టిడ్కో ఛైర్మన్ వే అజయ్ కుమార్





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 20 :** శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయసహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. తదుపరి స్వామివారి చిత్ర పటము, ప్రసాదాలను అందజేశారు . వీరితో సీనియర్ సహాయకులు సూర్యనారాయణ ప్రోటోకాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వాల్మీకి బోయలను మాజాతిలో కలపొద్దు.

- మీకు అంత ప్రేమ ఉంటే మీ జాతిలో కలుపుకోండి.
- భారతీయ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాబు



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 20 :-** వాల్మీకి బోయల్ని మా జాతిలో కలపద్దని మీకు వారిపై ప్రేమ ఉంటే మీ కులాలలో కలుపుకొండని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భారత్ ఆదివాసి పార్టీ అధ్యక్షడు మెట్టడం రాజు బాబు సూచించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనాధికాలంగా అడవుల్లోనే బ్రతుకుతున్న ఆదివాసీల జీవితాలను ప్రభుత్వాల ప్రశాంతంగా ఉండనివ్వడం లేదన్నారు. 1950 జనవరి 26వ తారీఖున రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి ఏదో ఒక కులాన్ని తీసుకొచ్చి గిరిజన జాబితాలో కలుపుతూనే ఉన్నారన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు దేశంలో ఉన్న ఆదివాసీలలో 2 ఉప జాతులు ఉండగా ఏదో ఒక కులాన్ని గిరిజన జాబితాలో కలపడం వల్ల ప్రస్తుతం 700 పైచిలుకు ఉపజాతులు ఏర్పడ్డాయి అన్నారు. అప్పటికి గిరిజన రిజర్వేషన్ నాలుగు శాతం ఉండగా వివిధ కులాలను గిరిజన జాబితాలో కలపడం వల్ల ప్రస్తుతం రిజర్వేషన్ ఆరు శాతానికి వచ్చిందన్నారు. ఈ ఆరు శాతం రిజర్వేషన్ కూడా ఎవరైతే వేరే కులాల నుండి కలపబడ్డారు వారే అనుభవిస్తున్నారు తప్ప నిజమైన ఆదివాసీలకు నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన ఆడపిల్లలను గిరిజన ఇతరులు పెళ్లి చేసుకుని గిరిజనుల పేర్లతో కొంతమంది గిరిజనులతో సంబంధం లేకుండా మరికొంతమంది బోగస్ గిరిజనులు గిరిజన రిజర్వేషన్ను ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు. దీనివల్ల నిజమైన ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతోందని దీనిపై పాలవకులు ఆలోచించాలి తప్ప ఓటు బ్యాంకు రాజకీయం చేయడం వల్ల అమాయక ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో గిరిజన జనాభా సుమారు 28 లక్షల మంది ఉండగా 50 లక్షల మంది పైసలుకు వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలిపితే గిరిజన జాబితాలో వాల్మీకి బోయలు కలిపినట్లు కాదని గిరిజనులన్నీ వాల్మీకి బోయల్లో కలిపినట్లు ఉంటుందని తోడేళ్ల మందలోకి మేకల్ని కలిపితే ఏ విధంగా తోడేలు మేకలని చంపకు తింటాయో ఆ విధంగా ఆదివాసీల పరిస్థితి దయనీయంగా మారుతుంది అన్నారు. గతంలో 2017 డిసెంబర్ 2న తెదేపా ప్రభుత్వం 2023 మార్చ్ 25న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారన్నారు. ఇది ముమ్మాటికి ఓట్లు కోసమేనని ఏరాజకీయ పార్టీ కూడా వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపద్దని మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఏ ఆదివాసేర రాజకీయ పార్టీకి కూడా ఆదివాసీల పక్షున నిలబడదా ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే ఆయా పార్టీలలో ఉన్న ఆది వాసి ఎమ్మెల్యేలు మాట్లాడలేకపోవడం బాధాకరమన్నారు. ఎదురు తిరిగితే మరోసారి టికెట్ ఇవ్వరనే భయంతో మాట్లాడలేకపోతున్నారన్నారు. రెండవసారి టికెట్ ఇచ్చినా ఉపయోగం లేదన్న విషయం ఓడిపోయిన తర్వాత ఆదివాసి ఎమ్మెల్యేలకు తెలుస్తుంది అన్నారు ప్రస్తుతం వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు తమ తమ పలుకుబడిని వారి కులం కోసం ఉపయోగిస్తున్నారన్నారు. ఆదివాసి ఎమ్మెల్యేలు కూటమి నాయకులు ఆదివాసి జాతి కోసం ఏం చేస్తారని ఆదివాసులు ఆశగా ఎదురుచూస్తున్నారని, భారత్ ఆదివాసి పార్టీ ఆదివాసీల పక్షాన నిలబడి పోరాడుతుందని భారత్ ఆదివాసి పార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోడ్డు పార్లమెంట్ లో ఉన్న 47 మంది గిరిజన ఎంపీలతో పాటు మిగతా ఎంపీలతో కేంద్ర ప్రభుత్వ పెద్దలతో రాష్ట్రపతితో కలిసి వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపద్దని కొరతారని రాజబాబు తెలిపారు.

## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పేడాడ రమణికుమారి





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 20 :** విశాఖ స్టేడియానికి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు తొలగింపు పైన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. మధురవాడ క్రికెట్ స్టేడియం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. విశాఖ ప్రగతికి రాచబాటలు వేసిన వైయస్ఆర్ ను కూటమి సర్కారు తీవ్రంగా అవమానించిందని, ఈ సందర్భంగా తొలగించిన పేరు యాధావిధిగా పెట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరి వెంకట కుమారి, విశాఖజిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.49.25లక్షలతో జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 20 :** జీవీఎంసీ 90వ వార్డ్, లక్ష్మీ నగర్, ఎఫ్ బ్లాక్, వాసుల ఎన్నో యేళ్ళుగా సరైన రోడ్డు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ఉండటం వల్ల నిధులు మంజూరు చేసినా పనులు జరగలేదు. కూటమి ప్రభుత్వం యేర్పడ్డ తరువాత కొండవాలు ప్రాంతాల్లో పలు సమస్యను 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా స్పందించి, పశ్చిమ నియోకవర్గ శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు రూ.49.25లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి కాలువలు, సిమెంట్ రోడ్లుకు బూతు నంబర్ 4లో అప్పలరాజు బడ్డీ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకటలక్ష్మీ, వార్డ్ ఇంచార్జ్ బాబీ, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సోమేశ్, టిడిపి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడి రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం, వెంకట లక్ష్మి, జ్యోతి, శ్రీను పట్నాయక్, పోతల సతీష్, సన్నీ, రామకృష్ణ, గట్టా రమణ, బవరాజు, సతీష్, సత్యం, అప్పారావు, ఉషారాణి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాలలో 22తేది న మెగా రక్తదాన శిబిరం.

ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయభారతి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 20 :-** ఈనెల 22వ తేదీన శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి తెలిపారు. ఈ రక్తదాన శిబిరం జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో అల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుకళాశాల విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపకులు,మరియు పరిసర ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం అంటే మరొకరికి పునర్జనమును ప్రసాదించడమే అవుతుందని అటువంటి పుణ్యకార్యంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ఎం ఎస్ ఎస్ యూనిట్ సమక్షంలో జరుగుతుందని ఆమె తెలిపారు.

## బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో కొలువుల జాతర





**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 20 :** జీవీఎంసీ 88వ వార్డు, నరవ బెహర పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ దూసుకుపోతున్నారు. నాలుగు నెలల్లో స్టార్జాప్, లీలమయి హెూండా, రాయల్ ఎన్ఫీల్డ్, డిఎస్ కనెక్టర్స్, రనే, మెగల్ టెక్, ఎలైట్ సాఫ్టెక్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, డైకిన్ సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చివరి సంవత్సరం చదువుతున్న 102 మంది విద్యార్థులు అలాగే పెందుర్తి గవర్నమెంట్ ప్రభుత్వ పాలిటెక్నిక్, పార్వతీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్, విశాఖ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 63 మంది విద్యార్థులు కూడా ప్రాంగణ నియామకాల్లో 2.28 లక్షల వార్షిక వేతనాలతో ఎంపికయ్యారని బెహరా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుకన్య తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులను బెహర విద్యాసంస్థల సెక్రటరి డాక్టర్ బెహర చైతన్య విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నియామకాల్లో పలు సంస్థల ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం పోర్షన్ మేళ





**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 20 :** ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వ ర్యంలో ఐటీసీ వారి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం పోర్షన్ మేళ కార్యక్రమం బి.ఆర్ కాలవల స జడ్పీహెచ్ హైస్కూల్లో గురువారం నిర్వహిం చడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ పోష్టిక ఆహారం గురించి అవగాహన సెక్షన్ కల్పి స్తూ,తీసుకోవాల్సిన పోష్టికాహారం పై వివరంగా విపులికరించారు, ఐదు రకముల స్టాల్స్ ఏర్పా టుచేసి విద్యార్థులకు అయోడిన్ ఆహారపు అల వాట్లు కోసం అవగాహన కల్పించారు. విద్యార్థినీ విద్యార్థులతో వివిధ రకాల సంస్కృతిక కార్యక్ర మాలు గేమ్స్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఐ జి డి స్టాఫ్ డి.సి.సాయి కృష్ణ ఓడబ్ల్యూఎస్ స్కూల్ టీచర్స్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడలో సేవ్ బీసెంట్ రోడ్...




**విజయవాడ, మార్చి 20, పెన్ పవర్:** విజయవాడలో ప్రధాన వాణిజ్య ప్రాంతమైన బీసెంట్ రోడ్డులో అనధికారిక వ్యాపారాలు రాజకీయ నాయకులకు కాసులు పండిస్తున్నాయి. మునిసిపల్ రోడ్డును హాకర్లకు అద్దెలకిస్తూ ప్రతి నెల లక్షలు పోగేసుకుంటున్నారు. ఈ దందా శృతి మించడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు కాంపెయిన్ ప్రారంభించారు.విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులు ప్రారంభించిన సేవ్ బీసెంట్ రోడ్డు ఉద్యమం చర్చనీయాంశంగా మారింది. పేదల ఉపాధి మాటున సాగుతున్న దందాను తెరపైకి తెచ్చింది. దశాబ్దాలుగా సాగుతున్న వ్యవస్థీకృత దందాను బయటపెట్టింది. సొంత భవనాల్లో పరాయి వారిలా వ్యాపారాలు చేసుకునే దుస?థితి యజమానులదైతే, పొట్ట కూటి కోసం రోడ్లపై వ్యాపారాలకు కూడా అద్దె చెల్లించాల్సిన పరిస్థితి బడుగు జీవులది.విజయవాడ వీధుల్లో వ్యాపారాలు కూడా రోజుకు లక్షలు సంపాదించి పెడతాయంటే నమ్మశక్యం కాదు. ఈ లాభాలు వ్యాపారాలు చేసే వారికి కాకుండా వారికి అండగా ఉంటామని చెప్పే నేతలకు కావడం విశేషం. ఏళ్ల తరబడి వ్యవస్థీకృతంగా సాగుతోన్న ఈ దందాలో తాజాగా రాజకీయ పోరు మొదలైంది.విజయవాడలో ప్రధాన మార్గలైన ఏలూరు రోడ్డు-బందరు రోడ్డులను కలుపుతూ ఉండే బీసెంట్ రోడ్డులో వందలాది వాణిజ్య సంస్థలు ఉంటాయి.గుండు సూది మొదలుకుని వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏమి కావాలన్నా ఈ మార్కెట్‌కు వెళితే దొరుకుతాయి. రోడ్డుకు ఇరువైపులా ఉండే దుకాణాల ముందు మరో దందా ఉంటుంది. ఈ రోడ్డులో ప్రతి దుకాణం ముందు నాలుగైదు బుట్టలు, టేబుళ్లు, తోపుడు బళు ఉంటాయిబీసెంట్ రోడ్డులో ఉండే రద్దీతో పాటు ఆ తాత్కలిక దుకాణాలకు కూడా దశాబ్దాల చరిత్ర ఉంది. భవనాల్లో సాగే వ్యాపారాలకు మునిసిపల్, కమర్షియల్ టాక్సులు, ఎలక్ట్రికల్ బిల్లులు ఉంటే రోడ్లపై సాగే వ్యాపారాలకు ప్రజాప్రతినిధుల టాక్స్ ఉంటుంది. వ్యాపారం స్థాయిని బట్టి రోజు వారీ అద్దెను వసూలు చేస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారాలను కొందరు కార్మిక సంఘాల నాయకులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధి పంచేసుకుని.. వాటిని విభజించి తమ అనుచరులకు ప్రాంతాల వారీగా అప్పగించారు.ఇలా ఒక్కో వ్యాపారానికి రోజుకు రూ.500 నుంచి రూ.1500 వరకు అద్దె వసూలు చేస్తారు. దాదాపు కిలోమీటరు పొడవు ఉండే బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా 200వందల మందికి పైగా చిరు వ్యాపారులు ఉంటారు.ఈ వీధి వ్యాపారులపై భవనాల్లో వ్యాపారాలు చేసే వారికి అక్కసుగా ఉన్నా వారి వెనుక ఉన్న నేతలకు భయపడి ఎవరు ప్రశ్నించే సాహసం కూడా చేసేవారు కాదు.బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు సొమ్ము చేసుకోవడం కూటమి ప్రభుత్వంలో ఓ నాయకుడికి ఆగ్రహం కలిగించింది. తాము అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వారు దందా చేయడం ఏమిటని భావించడంతో తాజా రగడ మొదలైంది. ప్రజా ప్రతినిధి అండతో రోడ్డు మధ్యలో కొత్తగా తోపుడు బళ్లను ఏర్పాటు చేయించడంతో వివాదం మొదలైంది. మార్చి 12న కొత్తగా 20 తోపుడు బళ్లను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడంతో వివాదం ముదిరింది.నిజానికి బీసెంట్ రోడ్డులో షోరూమ్‌లలో చేసే వ్యాపారాలకు, రోడ్లపై చేసే వ్యాపారాలకు సంబంధం ఉండదు. రోడ్లపై విక్రయించే వస్తువులు ప్రధానంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు అవసరమైనవి ఉంటాయి. దుస్తులు, చెప్పులు, పళ్లు, అలంకార వస్తువులు, ఫ్యాన్సీ వస్తువులు, గార్మెంట్స్ విక్రయాలు జరుగుతుంటాయి. చిరు వ్యాపారులకు ఉపాధి కావడంతో వ్యాపారులు కూడా సర్దుకుపోతూ వచ్చారు. చివరకు పరిస్థితి కాస్త ఒంటె, గుడారం తరహాలో తయారైందిఇన్నాళ్లు రెండు వరుసల వ్యాపారాలతో రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత రద్దీగా ఉంటే తాజాగా మూడో వరుసలో వ్యాపారాలు ప్రారంభించడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ వివాదం వెనుక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఉండటంతో అధికారులు కూడా వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారు. మార్చి 12 నుంచి బీసెంట్ రోడ్డులో వ్యాపారాలపై పట్టు కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. కొత్తగా 20 తోపుడు బళ్లను స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరులు ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది.రోడ్డు వ్యాపారాల వివాదంపై అధికారులకు పూర్తి సమాచారం ఉన్నా చోద్యం చూస్తున్నారు. ఈ రోడ్డులో అనధికారిక వసూళ్లలో విజయవాడ పోలీసులకు కూడా భాగం ఉండటంతో వివాద పరిష్కారం జోలికి పోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్లపై అనధికారిక వ్యాపారాలను తొలగిస్తే అందరి జేబులకు చిల్లు పడుతుందనే ఉద్దేశం నాయకులకు ఉంది. దీంతో ఎవరు వెనక్కి తగ్గడం లేదు. కొత్తగా వ్యాపారాల కోసం తీసుకొచ్చిన బళ్లపై దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయి.బీసెంట్ రోడ్డు వివాదంపై వ్యాపారులు, భవన యజమానులు మంత్రి నారా లోకేష్‌ను ఆశ్రయించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నారా లోకేష్ వివాద పరిష్కార బాధ్యతను విజయవాడ ఎంపీకి అప్పగించారు. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లను పూర్తిగా ఆక్రమించి ఉంచడంతో దుకాణాలకు సరుకు తెచ్చుకునే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు.వీధి వ్యాపారుల నుంచి వసూళ్లు ప్రతి నెల రూ.40.50లక్షల వరకు ఉండటంతో వాటి మీద పట్టుకోసం పార్టీల మధ్య యుద్ధం జరుగుతోంది. పేరుకు పేదల బతుకు దెరువు ఉన్నా వాటి వెనుక రాజకీయ నాయకుల వసూళ్ల దందా ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తోంది. వివాదం పరిష్కారమైనా ఉన్న దాంట్లో అందరి వాటాల లెక్క తేలినా చాలని భావిస్తున్నారు. మరోవైపు ఆక్రమణలు పెరిగి పోవడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు అంటూ తమ దుకాణాల ముందు ప్రచారం చేస్తున్నారు. బ్రాండ్ ఏపీ అని ప్రచారం చేస్తోన్న ప్రభుత్వం అక్రమ వసూళ్ల దందాకు ఎలా ముగింపు పలుకుతుందో చూడాలి.

# సజ్జలకు జగన్ వార్నింగ్



**విజయవాడ, మార్చి 20, పెన్ పవర్**వైసీపీ ప్రస్తుత ఉన్న పరిస్థితికి కారణం వైయస్ జగన్ తో పాటుగా సజ్జల రామకృష్ణారెడ్డి అనేది రాజకీయ వర్గాల్లో ఉన్న అభిప్రాయం. 2019లో 151 స్థానాలతో అత్యంత ఘనవిజయం సాధించిన పార్టీ? 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడాన్ని వైసిపి కార్యకర్తలు అసలు జీర్ణించుకోవడం లేదు. అటు వైసీపీ నేతలకు కూడా ఈ ఓటమి ఇంకా మింగుడు పడటం లేదని చెప్పాలి. 2010 నుంచి కష్టపడి 2019లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వైయస్ జగన్? అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు, మాట్లాడిన మాటలు వైసీపీని బాగా ఇబ్బంది పెట్టాయి.దానికి తోడు పార్టీ నేతలు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం? పార్టీని మరింత ఇబ్బందులకు గురిచేసిందని చెప్పాలి. ఇంకా పార్టీ నేతలను జగన్ కు దూరం చేయడం కూడా వైసిపి పతనానికి కారణమనే అభిప్రాయాలు చాలామంది నుంచి వినిపించాయి. ముఖ్యంగా వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి? వైయస్ జగన్ కు పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ? జగన్ ను కార్యకర్తలకు, పార్టీ నాయకులకు దూరం చేశారనే అభిప్రాయాలు అప్పట్లో చాలా వరకు వైసిపి నేతల నుంచే వినిపించాయి.ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఏం చేయాలన్నా సరే సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి ఉండాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు అప్పట్లో. ఇక వైసిపి సోషల్ మీడియా కూడా విజయసాయిరెడ్డి నుంచి సజ్జల రామకృష్ణారెడ్డి లాక్కున్నారు. వైసీపీలో రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి పెత్తనమే ఎక్కువగా కనపడింది. దీనితో విజయసాయిరెడ్డి విసిగిపోయి జగన్ కు దూరమయ్యారు. సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణం అదే. ఈ విషయాన్ని స్వయంగా విజయ సాయి రెడ్డి వెల్లడించారు.అయితే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో వైయస్ జగన్ జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలకు రామకృష్ణారెడ్డిని దూరంగా ఉంచాలని జగన్ భావిస్తున్నారట. పార్టీ నేతలతో కూడా ఎటువంటి సమావేశాలు నిర్వహించొద్దని? పార్టీ నేతలతో కూడా టచ్ లో ఉండవద్దని సజ్జల రామకృష్ణారెడ్డికి? జగన్ స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. గతంలో ఆయన సాక్షిలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కూడా సాక్షికి పరిమితం కావాలని జగన్ చెప్పినట్లు సమాచారం. సాక్షిలో ఎడిటర్ గా సజ్జల వైసీపీ అనుకూలంగా ఎన్నో కథనాలు రాసేవారు.పార్టీ ప్రజల్లోకి వెళ్ళడానికి ఇది బాగా ఉపయోగపడేది. ఇప్పుడు దానికి మాత్రమే ఆయన పరిమితం కావాలని? కొన్నాళ్లపాటు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటే మంచిది అని జగన్ సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. అలాగే తాడేపల్లి నివాసంలో కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ఉండకూడదు అని జగన్ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. విజయసాయిరెడ్డి వ్యవహారంతో కంగుతిన్న వైయస్ జగన్? మరిన్ని ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రామకృష్ణారెడ్డిని దూరంగా పెడుతున్నట్లు సమాచారం.

# వైసీపీ గూటికి కాపు రామచంద్రారెడ్డి

**అనంతపురం, మార్చి 20, పెన్ పవర్**
వైసీపీలో నుంచి బయటకు వెళ్లిపోయే నాయకులు తప్పించి ఆ పార్టీలోకి కొత్తగా వచ్చే నేతలే కనిపించడం లేదు. పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జుల కోసం ఆ పార్టీ వెతుక్కుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పార్టీని వీడిన నేతలు తిరిగి రీ ఎంట్రీకి ప్రయత్నిస్తుండటం జగన్‌కు ఊరటగా మారిందంటున్నారు గతంలో ఎప్పుడు చూడని విపత్కర పరిస్థితులను వైసీపీ చూస్తోంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుంచి ఆ పార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కొంటుంది. 151 స్థానాల్లో ఘన విజయం సాధించిన ఆ పార్టీ , 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం అయింది. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ కూటమి ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లును కైవసం చేసుకుంది.అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది.11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించ లేకపోయింది. నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయింది.ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలయ్యాయి. వైసీపీ ఘోర ఓటమితో ఆ క్యాడర్ డీలా పడిపోయింది. మరోవైపు పార్టీకి కీలక నేతలంతా కూడా రాజీనామా చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన నేతలంతా కూడా రాజీనామా చేసి బయటకు వచ్చేస్తున్నారు.పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం ఇటీవలే పార్టీతో పాటు, తన రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.పార్టీ నుంచి వెళ్లే వారు తప్పిస్తే.. పార్టీలోకి వచ్చే నేతలెవ్వరూ కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గత ఎన్నికల ముందు పార్టీని వీడిన నేత , తిరిగి వైసీపీలోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారని తెలుస్తోంది. ఆ నేత మరెవరో కాదు.. సీనియర్ నేత కాపు రామచంద్రారెడ్డి. గత సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన వైసీపీని వీడి బీజేపీలో చేరారు. రాయలసీమలోని అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డి విజయం సాధించారు.2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయనకు , తిరిగి టికెట్ ఇవ్వడానికి జగన్ నిరాకరించారు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి చేశారు.వైసీపీకి దూరమయ్యాక కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడకపోవడం, అదే సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు కుదరడంతో ఆయన బీజేపీలోకి ఫిరాయించారు. గత ఎన్నికల్లో ఏపీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు.
టీడీపీ నుంచి కాల్వ శ్రీనివాసులు ఇక్కడ నుంచి విజయం సాధించారు. ఓడిపోయిన తర్వాత మెట్టు గోవింద రెడ్డి పార్టీలో పెద్దగా యాక్టివ్‌గా లేరు.మెట్టు గోవిందరెడ్డి బెంగళూరులో ఉంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో సైతం పెద్దగా పాల్గొనడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఇదే సమయంలో కాపు రామచంద్రారెడ్డి సైతం తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.బీజేపీలో పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంతో తిరిగి ఆయన తన సొంత గూటికి చేరుకోవాలని చూస్తున్నారని తెలుస్తోంది.జగన్‌తో తనకున్న సాన్నిహిత్యం కారణంగా ఆయన తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నట్లు సమాచారం. అన్ని అనుకున్నట్టు జరిగితే జగన్ జిల్లాల పర్యటన సమయంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఆమత్యా... ఇంకా టైముందే...

**ఏలూరు, మార్చి 20, పెన్ పవర్** ఎమ్మెల్సీ నాగబాబు. సైలెంట్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. తమ్ముడికి అండగా నిలిచారు. తెర వెనుక కష్టపడ్డారు. జనసైన్యాన్ని నడిపించారు. ఇన్నాళ్లూ పార్టీకే పరిమితం అయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా పొలిటికల్ స్క్రీన్ మీద మెగా రోల్‌కు రెడీ అయ్యారు. ఇటు పార్టీ, అటు ప్రభుత్వం.. జన సైనికులకు డబుల్ ధమాకా.నాగబాబును ఎమ్మెల్సీని చేసిందే మంత్రి పదవి ఇవ్వడానికి అని అంటున్నారు. ఆయనకు ఇచ్చే కేబినెట్ బెర్త్ ఇదే అంటూ రకరకాల ప్రచారమూ జరుగుతోంది. అదిగో ఉగాదికే కేబినెట్ విస్తరణ.. లేదులేదు జూన్లో తొలకరి తర్వాత అంటూ మరో వాదన. ఇలా రకరకాల డేట్స్ వినిపిస్తున్నాయి. అన్నయ్య తనకు మొదటినుంచి బలమైన అండాదండాగా ఉన్నారని.. ఆయనకు సముచిత న్యాయం చేయడం ధర్మమని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెప్పారు. అందుకే, ఎమ్మెల్సీతో పాటు మంత్రి పోస్ట్ కూడా పక్కా అంటున్నారు.ఇక్కడే కాస్త ట్విస్ట్ ఇస్తూ సోషల్ మీడియాలో మరో రకమైన ప్రచారం కూడా జరుగుతోంది. నాగబాబుకు కాస్త నోరు ఎక్కువ. దురుసుతనమూ ఎక్కువే. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నైజం. పోస్టులతో ప్రత్యర్థులను గిల్లడంలో ఎక్స్‌పర్ట్. లౌక్యం కంటే ముక్కుసూటితనం మెండు. ఇలా నవరసభరితంగా ఉండే నాగబాబు.. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎలా ఉండబోతున్నారనేదే ఇంట్రెస్టింగ్ పాయింట్. ఒకవేళ మంత్రి కూడా అయితే.. అప్పుడుంటుంది అసలు మజానాగబాబుకు ఉన్న ఈ ప్రత్యేక నేచరే ఆయనకు ప్లస్ అండ్ మైనస్. ఇటీవల పిఠాపురంలో జరిగిన జనసేన జయకేతనం సభలో నాగబాబు మాట్లాడిన తీరుపై మిక్స్‌డ్ టాక్ వచ్చింది. పవన్ గెలుపునకు రెండు ఫ్యాక్టర్స్ మాత్రమే కారణమంటూ.. మిగతా లీడర్ల స్థాయి తగ్గించినట్టు మాట్లాడారనే విమర్శ వచ్చింది. మెయిన్‌గా వర్మ టార్గెట్‌గానే నాగబాబు అలా అన్నారని టీడీపీ వర్గాల్లో అసంతృప్తి ఉందట. పిఠాపురంలో జనసేనాని గెలుపులో టీడీపీ, వర్మ పాత్రను తక్కువ చేసి మాట్లాడటం ఏంటని? నాగబాబు అలా మాట్లాడటం తగదనే చర్చ నడిచింది. ఎమ్మెల్సీ కాగానే ఆయన ఇలా అంటే.. ఇక మంత్రి అయితే.. నాగబాబు జోరు ఇంకెలా ఉంటుందోననే ఆలోచనలో టీడీపీ ఉందని తెలుస్తోంది. ఆ పాయింట్ బేస్ చేసుకుని.. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వరంటూ ఓ వర్గం సోషల్ మీడియాలో నెగటివ్ పబ్లిసిటీ కూడా చేస్తోంది. ఈ ప్రచారం రెండు పార్టీలకూ కాస్త ఇబ్బందిగా మారింది.పవన్ కల్యాణ్ అంత కాకున్నా.. నాగబాబు కూడా ఫైర్ బ్రాండ్. మెగా బ్రదర్ కూడా ఇకముందు ఫుల్ యాక్టివ్ అయితే.. ఇక జనసేన దూకుడుకు పగ్గాలుండకపోవచ్చు. పార్టీలో, పబ్లిక్ లో మరింత జోష్ రావొచ్చు.

# పెద్దిరెడ్డికి వరుస కష్టాలు




**తిరుపతి, మార్చి 20, పెన్ పవర్** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ పునాదులు కదులుతున్నాయి. ముసలికి నీళ్లలో బలం ఉన్నట్టు.. పుంగనూరు అడ్డాగా దశాబ్దాలుగా పెద్దిరెడ్డిదే పెత్తనం కొనసాగింది. మైనింగ్ నుంచి లిక్కర్ వరకు.. ఆయనదే హవా. ఆయన చెప్పిందే శాసనం. కను సైగలతో పుంగనూరు నియోజకవర్గాన్ని, ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఏలారు పెద్దిరెడ్డి. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం పతనం కావడంతో.. పెద్దిరెడ్డి పాపాల పుట్ట పగులుతోంది. వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెడ్ బుక్ పేర్లను బయటకు తీస్తుండటంతో.. పెద్దిరెడ్డితో పాటు ఇన్నాళ్లూ ఆయన అడుగులకు మడుగులు ఒత్తిన కొందరు ఖాకీల కూసాలు సైతం కదులుతున్నాయి. తాజాగా జరిగిన ఓ మర్డర్.. చిత్తూరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌నే షేక్ చేసింది. ఇన్నాళ్లూ పొలిటికల్ పెద్దలకు ఊడిగం చేసిన పోలీసుల స్థానాలు మారాయి. పనిలో పనిగా.. చిత్తూరు జిల్లా యంత్రాంగం మొత్తాన్ని ప్రక్షాళన చేస్తోంది పోలీస్ శాఖ.ఒకరు, ఇద్దరూ కాదు. ఏకంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఏకంగా 264 మంది పోలీసులను రాత్రికి రాత్రే బదిలీ చేసింది ప్రభుత్వం. కౌన్సిలింగ్ గట్రా లేకుండా.. ఒక్క ఆర్డర్‌తో అందరినీ ఆర్డర్ లో పెట్టింది. జిల్లాలోని ప్రతీ పీఎస్‌లోనూ ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. పుంగనూరు పోలీస్ స్టేషన్ లో ఏకంగా 20 మందిపై వేటు పడింది. పుంగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా 60 మంది ఖాకీలు బదిలీ అయ్యారు. తీవ్ర ఆరోపణలు ఉండి, పెద్దిరెడ్డి మనుషులుగా ముద్ర ఉన్న సిబ్బందిని సుదూర ప్రాంతాలకు పంపించారు. కొందరిని కుప్పం, రాళ్ల బూదుగూరుల ఖూలకు బదిలీ చేశారు. చిత్తూరు మహిళా స్టేషన్లో పని చేస్తున్న వారికి, రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్న పలువురికి.. పుంగనూరులో పోస్టింగ్ ఇచ్చారు.ఇంతటి సంచలన నిర్ణయానికి కారణం ఇటీవల చిత్తూరులో జరిగిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ దారుణ హత్య. ఈ మర్డర్ ను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఇంకా వెయిట్ అండ్ సీ విధానం సరికాదని.. బదిలీ కొరడా ఝులిపించింది. ఏకకాలంలో.. ఏకంగా 264 మంది పోలీసులను బదిలీ చేయడం మాత్రం మామూలు విషయం కానే కాదు. శాంతిభద్రతల మేటర్ లో సర్కారు ఎంత సీరియస్ గా ఉందో చెప్పకనే చెప్పింది.చిత్తూరు జిల్లాలో పోలీసుల పని తీరుపై ప్రభుత్వం కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉంది. శాంతిభద్రతల విషయంలో పోలీసులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ నేతలపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టనట్టు ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే.. ఈ సంచలన నిర్ణయం అంటున్నారు. కానిస్టేబుల్ లతో పాటు సీఐ, ఎస్సై స్థాయి అధికారులు కూడా ఈ లిస్ట్ లో ఉన్నారు.గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో పని చేసిన నర్సింహులు అనే ఎస్సై తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఆనాటి పెద్దల అండ చూసుకుని రెచ్చిపోయాడని అంటారు. ఓ ఎన్నారైని అక్రమ అరెస్ట్ చేసి.. అతను విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్నాడని.. అతని నుంచి 3 లక్షలు బలవంతంగా వసూల్ చేశారనే ఆరోపణ ఉంది. ఓ భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకుని.. ఆ భార్యతో పుస్తెలతాడు అమ్మించి మరీ డబ్బులు లాగేసుకున్నాడని అంటారు. ప్రభుత్వం మారాక ఆ అరాచక ఎస్సై నర్సింహులుపై సస్పెన్షన్ వేటు పడింది. లేటెస్ట్ గా.. 264 మంది పోలీసుల బదిలీలతో.. పుంగనూరుతో పాటు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ ను ఆర్డర్ లో పెట్టే పని ప్రారంభించింది. ఈ బదిలీల వేటుతో పరోక్షంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనానికి చెక్ పెట్టినట్టేనని అంటున్నారు. రెడ్ బుక్ ఎఫెక్ట్ ఎట్టా ఉంటాదో ఇప్పటికైనా పెద్దిరెడ్డికి తెలిసొచ్చుంటుందిగా? పోలీసులు సరే.. మరి నెక్ట్స్ టార్గెట్ పెద్దాయనేనా?

## వైసీపీకి ఎమ్మెల్సీ మర్రి రాజీనామా...

**గుంటూరు మార్చి 20, పెన్ పవర్** అసలే ఎండాకాలం.. ఆపై విపరీతమైన ఉక్కపోత. ప్రస్తుతం ఫ్యాన్ పార్టీలో అదే జరుగుతోంది. ఫ్యాన్ గాలి సరిగా తగలక ఫ్యాన్‌కు దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యారు కొందరు నేతలు. తాజాగా పల్నాడుకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆ పార్టీకి రాంరాం చెప్పేశారు. తన లేఖను అధినేత జగన్‌కు పంపించారు. దీంతో ఇప్పటివరకు ఆ పార్టీలో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది.పల్నాడు జిల్లాలో వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి సైతం ఆయన రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా ఆయన పార్టీపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా అధినేతతోపాటు కొందరి వ్యవహారశైలి నచ్చక రాజీనామా చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.వైసీపీలో కీలక నేతల్లో మర్రి రాజశేఖర్ ఒకరు. 2004 చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన చరిత్ర ఆయనది. ఆ తర్వాత మారిన రాజకీయాల నేపథ్యంలో సీఎం రాజశేఖర్‌రెడ్డికి దగ్గరయ్యారు. ఆ తర్వాత గుంటూరు నుంచి కీలక నేతల్లో ఒకరిగా పేరు తెచ్చారు. 2009 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీ ప్రయార్టీ ఇచ్చింది.ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వైఎస్ అభిమానంతో జగన్ పార్టీలోకి వెళ్లారు. పార్టీ పెట్టిన నుంచి వైసీపీలో కంటిన్యూగా ఉన్న నేతల్లో ఆయన కూడా ఒకరు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు రాజశేఖర్. 2019 ఎన్నికల సమయంలో మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.ఈసారి విడుదల రజనీని గెలిపించాలని చిలుకలూరి పేట బహిరంగసభలో చెప్పారు. చెప్పినట్టుగా రజనీ గెలిచింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. కాకపోతే మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడానికి దాదాపు మూడేళ్లు పట్టింది. కానీ మంత్రి పదవి మాత్రం ఆయనకు అందని ద్రాక్ష అయ్యింది.2024 చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలని భావించారు మర్రి రాజశేఖర్. అయితే అక్కడి నుంచి వైసీపీ తరపున మనోహర్ నాయుడు పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. చిలుకలూరిపేట పార్టీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగిస్తారని ఆయన భావించారు. మరోసారి విడుదల రజినీని నియమించారు.అప్పటి నుంచి ఆయన ఆగ్రహంతో రగిలిపోతున్నారు. రాజకీయాల్లోకి వచ్చి తన కెరీర్ నాశనం చేసుకున్నానని పలుమార్లు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీలోకి వచ్చి తాను ఆర్థికంగా నష్టపోయానని, పార్టీ తనను ఆదుకోలేదని తన సన్నిహితుల వద్ద వాపోయారు.ఒకానొక దశలో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు కూడా.గుంటూరు కోర్టులో న్యాయవాదిగా దర్శనమిచ్చారు మర్రి రాజశేఖర్. ఈ విషయం తెలియగానే అప్పటి సీఎం జగన్ వెంటనే పిలిచి ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చారు.రెండేళ్ల కిందట ఆయనకు ఆ పదవి ఇచ్చారు. తాజాగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రేపోమాపో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేస్తారని అంటున్నారు. ఆయన టీడీపీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీ రాజీనామా చేశారు. మర్రి రాజశేఖర్ ఐదో వ్యక్తి. ఎమ్మెల్సీల రాజీనామాలను మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఆమోదించలేదు. వీరితోపాటు మరి కొంతమంది నేతలు రాజీనామాలకు రెడీగా ఉన్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. రాబోయే రోజుల్లో ఇంకెంత మంది బయటకు వస్తారో చూడాలి.

# సన్ రైజర్స్, చెన్నైకి నో ఛాన్స్: ప్లే ఆఫ్ కు వెళ్లే నాలుగు జట్లు చెప్పిన డివిలియర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ కు రంగం సిద్ధమైంది. ప్రపంచ క్రికెటర్లందరూ ఆడబోయే ఈ మెగా టోర్నీ మరో రెండు రోజుల్లో గ్రాండ్ గా ప్రారంభం కానుంది. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీ మే 25 న జరగబోయే ఫైనల్ తో ముగుస్తుంది. రెండు నెలలకు పైగా అభిమానులను అలరించడానికి సిద్ధంగా ఉంది. గత ఏడాది ఐపీఎల్ మెగా ఆక్షన్ జరగనుండడంతో అన్ని జట్లు కొత్త ప్లేయర్లతో కళకళలాడుతున్నాయి. ఈ సారి ప్రతి జట్టు కూడా పటిష్టంగా కనిపిస్తుంది. మొత్తం 10 జట్లలో ఏ జట్టు ప్లే ఆఫ్ కు వెళ్తుందో చెప్పడం కష్టం. ఈ నేపథ్యంలో మాజీ రాయల్ ఛాలెంజర్స్ స్టార్ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఐపీఎల్ 2025 లో ప్లే ఆఫ్ కు వెళ్లే జట్లేవో అంచనా వేశాడు. డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు,గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ప్లే ఆఫ్ కు చేరుకుంటాయని తెలిపాడు.

"ఈ సీజన్ లో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకోగలదని నేను భావిస్తున్నాను. ఆర్సీబీ కూడా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ఎందుకంటే ఈ సారి జట్టు సమతుల్యతలో ఉంది. గుజరాత్ టైటాన్స్, డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ కూడా ప్లేఆఫ్ కు చేరే ఛాన్స్ ఉంటుంది". అని ఈ మాజీ సౌతాఫ్రికా దిగ్గజ ప్లేయర్ అభిప్రాయపడ్డాడు. డివిలియర్స్ లిస్ట్ లో ఐదుసార్లు ఛాంపియన్లుగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేయడంతో పాటు.. తీవ్ర చర్చకు దారి తీసింది. చెన్నై బలమైన జట్టని.. అయినప్పటికీ తన ఎంపికలకు కట్టుబడి ఉంటానని అన్నాడు. ఇక ఈ సీజన్ లో అత్యంత బలంగా కనిపిస్తున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పేరును కూడా డివిలియర్స్ చెప్పలేదు.

మరోవైపు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ ఐపీఎల్ 2025 టైటిల్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు గెలుచుకుంటుందని తన జోశ్యాన్ని తెలిపాడు. ఈసీజన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది.

# ఇకపై బౌలర్లకు పండగే.. పాత రూల్‌ను మళ్ళీ తీసుకొచ్చిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ప్రారంభానికి ముందు బీసీసీఐ కొత్త రూల్స్ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఆటగాళ్లు బంతిపై లాలాజలం వాడకూడదనే రూల్ ను ఎత్తేసింది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఆటగాళ్లు బంతిపై లాలాజలాన్ని వాడకూడదని బీసీసీఐ నిషేధించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బౌలర్లకు గుడ్ న్యూస్ చెబుతూ బంతిపై ఉమ్మి రాసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం (మార్చి 20) ముంబైలోని క్రికెట్ సెంటర్‌లో జరిగిన కెప్టెన్ల సమావేశంలో బీసీసీఐ ఈ విషయాన్ని క్రిక్‌బజ్‌కు తెలిపినట్టు సమాచారం.

కొత్త సీజన్ ప్రారంభానికి ముందు జరిగిన ఐపీఎల్ కెప్టెన్ల సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో 10 మంది కెప్టెన్లు పాల్గొనగా.. మెజారిటీ కెప్టెన్లు ఈ ప్రతిపాదనకు అంగీకరించినట్టు తెలుస్తుంది. బంతికి లాలాజలం రాయడం అనేది ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం. కొవిడ్ సమయంలో ఈ రూల్ ను బీసీసీఐ నిషేధించగా.. 2022 ఐసీసీ ఈ నిషేధాన్ని శాశ్వతం చేసింది. బీసీసీఐ మరల ప్రవేశ పెట్టిన ఈ రూల్ పై బౌలర్లు సంతోషంగా ఉన్నారు. బౌలర్లు బంతి పాత పడ్డ తర్వాత దానికి ఉమ్మి రాసి రివర్స్ స్వింగ్ రాబట్టుకోవచ్చు.

బౌలర్లు బంతిపై లాలాజలం వాడడానికి అనుమతి ఇవ్వాలని.. ఈ విషయం గురించి తరచుగా చర్చించేవారని స్టార్ ఇండియా పేసర్ మహ్మద్ షమీ ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మాట్లాడారు. దీంతో పాటు బౌలర్లకు అనుకూలంగా మరో రూల్ ను బీసీసీఐ తీసుకొచ్చింది. రెండో ఇన్నింగ్స్ సమయంలో రెండు కొత్త బంతులని ఉపయోగించవచ్చు అనే రూల్ ను ప్రవేశపెట్టింది. రెండో కొత్త బంతిని 11 ఓవర్ నుంచి తీసుకోవచ్చు. మంచు కారణంగా బౌలింగ్ చేయడానికి కష్టంగా మారుతున్న తరుణంలో ఈ రూల్ తీసుకొచ్చింది.బీసీసీఐ కొత్తగా ప్రవేశపెట్టిన ఈ రూల్స్ తో బంతికి బ్యాట్ కు మధ్య హోరా హోరీ సమరాన్ని చూడొచ్చు. క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 సీజన్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. శనివారం (మార్చి 22) గ్రాండ్ గా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(%ఖఖ=%), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) జట్లు తలపడనున్నాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది.

# నాలుగో ప్లేయర్ ఎవరు..? ఓవర్సీస్ క్రికెటర్‌పై సన్ రైజర్స్ గందరగోళం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ మరింత పటిష్టంగా మారింది. ఇషాన్ కిషాన్, హర్షల్ పటేల్, మహమ్మద్ షమీ లాంటి ఆటలు చేరడంతో ఈ సారి టైటిల్ ఫేవరేట్స్ జట్లలో ఒకటిగా నిలిచింది. కమ్మిన్స్ కెప్టెన్సీలో సూపర్ ఫామ్ లో ఉన్న సన్ రైజర్స్(%ూ=ు%) తొలి మ్యాచ్ రాజస్థాన్ రాయల్స్ ఆడనుంది. హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియంలో మార్చి 23 న ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ కోసం సన్ రైజర్స్ ఎలాంటి విదేశీ ఆటగాళ్లతో బరిలోకి దిగుతుందనే విషయంలో ఆసక్తి నెలకొంది. కెప్టెన్ కమ్మిన్స్ తో టాప్ ఫామ్ లో ఉన్న ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసన్ తుది జట్టులో ఉండడం ఖాయమైంది. ఈ ముగ్గురినీ ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు సన్ రైజర్స్ రిటైన్ చేసుకుంది. హెన్రిచ్ క్లాసెన్ కు అత్యధికంగా రూ. 23 కోట్లు (దక్షిణాఫ్రికా, బ్యాటర్/ వికెట్ కీపర్) పాట్ కమిన్స్ కు (కెప్టెన్, ఆస్ట్రేలియా బౌలర్) రూ.18 కోట్లు, ట్రావిస్ హెడ్ కు రూ.14 కోట్లు (ఆస్ట్రేలియా బ్యాటర్) ఇచ్చి రిటైన్ చేసుకుంది. ఈ ముగ్గురు స్టార్ ప్లేయర్లు విఫలమైనా టోర్నీ మొత్తం తుది జట్టులో ఉండడం దాదయో ఖాయంగా కనిపిస్తుంది. ఇక నాలుగో ఫారెన్ ప్లేయర్ ఎవరనే విషయంలో గందరగోళం మొదలైంది.

సన్ రైజర్స్ ఈ సీజన్ లో మొత్తం 7 గురు ఫారెన్ ప్లేయర్లతో ఆడుతుంది. కమ్మిన్స్, క్లాసన్, హెడ్ తో పాటు ఆడమ్ జంపా (రూ.2.4 కోట్లు, ఆస్ట్రేలియా స్పిన్నర్),ఎషాన్ మలింగ (రూ.1.2 కోట్లు శ్రీలంక బౌలర్), కమిందు మెండిస్ (రూ.75 లక్షలు శ్రీలంక ఆల్ రౌండర్), వియాన్ ముల్డర్ (రూ. 75 లక్షలు, సౌతాఫ్రికా ఆల్ రౌండ) హైదరాబాద్ జట్టులో చేరారు. ఈ నలుగురిలో ఒక్కరికే తుది జట్టులో స్థానం దక్కనుంది. రాహుల్ చాహర్ లాంటి స్పెషలిస్ట్ స్పిన్నర్ ఉండడంతో జంపా బెంచ్ కే పరిమితం కావొచ్చు. బ్యాటింగ్ అత్యంత పటిష్టంగా ఉండడంతో శ్రీలంక బ్యాటర్ కామిందు మెండీస్ ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకోవడం కష్టంగానే కమిపిస్తుంది. హర్షల్ పటేల్,మహ్మద్ షమీ,పాట్ కమిన్స్,జయదేవ్ ఉనద్కత్ లాంటి దుర్భేధ్యమైన పఫాస్ట్ బౌలర్లు ఉండడంతో శ్రీలంక ఫాస్ట్ బౌలర్ ఎషాన్ మలింగకు నిరాశ తప్పేలా కనిపించడం లేదు. ఆల్ రౌండర్ విభాగంలో జట్టు బలహీనంగా కనిపిస్తుంది. లోయర్ ఆర్డర్ లో పరుగులు చేయడానికి ఒక బ్యాటర్ కావాలి. దీంతో సౌతాఫ్రికా ఆల్ రౌండర్ ముల్డర్ కు తుది జట్టులో ఛాన్స్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నాగార్జున సెంచరీ 'మనం'లా క్లాసిక్!

కింగ్ నాగార్జున 100వ చిత్రం చేరువలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కింగ్ సెంచరీపై చాలా మంది దర్శకులు కన్నేసారు. పూరి జగన్నాథ్, మోహన్ రాజా, తమిళ్ డైరెక్టర్ నవీన్ సహాపలువురు నాగార్జునకు స్టోరీలు వినిపించి రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ ఛాన్స్ ఎవరికి దక్కుతుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అక్కినేని కాంపౌండ్ నుంచి తాజాగా వినిపిస్తోన్న మాట ఏంటి? అంటే నాగార్జున 100వ సినిమా విషయంలో పైన చెప్పబడిన దర్శకులు ఎవరూ కింగ్ విజన్ కి ఏమాత్రం సరిపోవడం లేదుట. నాగార్జున ఓ మంచి 'మనం' లాంటి క్లాసిక్ చిత్రంలో నటించాలని ఆశపడుతున్నారుట. అందులో కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా భాగమవ్వాలని...ఎవరు కథ వినిపించినా? తనతో పాటు వారసుల్ని కూడా భాగం అయ్యే కథ అయితే బాగుంటుందని భావిస్తున్నారుట. ల్యాండ్ మార్క్ చిత్రం కెరీర్ లో ఏ నటుడైనా గొప్పగా మిగిలిపోవాలని కోరుకుంటారు. అందుకే నాగార్జున తన కుటుంబానికి బాగా కలిసొచ్చిన క్లాసిక్ స్టోరీతోనే వెళ్లాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. అక్కినేని ఫ్యామిలీ అంతా లవర్ బోయ్ ఇమేజ్ ఉన్న నటులే. ఏఎన్నార్ నుంచి అఖిల్ వరకూ. మాస్ ఇమేజ్ కోసం ప్రయత్నించినా ప్రతీసారి వైఫల్యమే ఎదురైంది. అందుకే కింగ్ సెంచరీ విషయంలో ఓ క్లారిటీతో ఉన్నట్లు తెలుస్తోంది.మరి ఆ త్రయాన్ని కలపాలంటే కచ్చితంగా సీనియర్ అయితేనే పనవుతుంది. ఆ ఫ్యామిలీ తో మంచి బాండింగ్ కూడా కలిగి ఉండాలి. టాలీవుడ్ లో అలాంటి డైరెక్టర్లు ఎవ్వరూ లేరు. కాబట్టి మళ్లీ 'మనం' ఫేం విక్రమ్. కె. కుమార్ రంగంలోకి దిగాల్సిందే.





హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది



కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వక నివాళి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com